

## ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా ఎన్నిక అధికారి, పోలీస్ కమిషనర్**

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 17, ఫిబ్రవరి 2024 16 పేజీలు




# ఉమ్మడి జిల్లాలో.. బంద్ సక్సెస్

## స్తంభించిన రవాణా వ్యవస్థ

**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బంద్ సక్సెస్‌ఫుల్‌గా ముగిసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకూ తావు లేకుండా బంద్ సజావుగా కొనసాగింది. బంద్ ప్రభావంతో జనజీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఉదయం నుంచి ఆందోళనకారులు బస్టాండ్‌లు, బస్ డిపోల ఎదుట బైఠాయించారు. ఆర్టీసీ బస్సులు రోడ్డు ఎక్కకుండా అడ్డుకున్నారు. ఈ బంద్‌కు ఆటోవాలాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యా సంస్థలు, బ్యాంకులు, సినిమా హాల్, పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నప్పటికీ విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకొని సజావుగా పరీక్షలు రాశారు.





**వాణిజ్య కార్యకలాపాలకు తీవ్ర ఆటంకం**

**మూతపడిన విద్యాసంస్థలు**

2లో..

2లో..

## డీసీసీబీ చైర్మన్‌గా... దొండపాటి



**-కూరాకుల తొలగింపుతో అప్పగించిన డిసిఓ**

**-వెంకటాయపాలెం పిఎసిఎస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:**

ఎట్టకేలకు కోర్టు తీర్పుతో ఇప్పటివరకు డిసిసిబి చైర్మన్‌గా ఉన్న కూరాకుల నాగభూషణం ఆ పదవి నుంచి దిగిపోయారు. దాంతో డిసిసిబి ఉపాధ్యక్షుడిగా ఉన్న దొండపాటి వెంకటేశ్వరరావుకు అధ్యక్ష పదవిని అప్పగిస్తూ, డిసిఓ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా ఏదైనా పరిస్థితుల్లో అధ్యక్షుడు తొలగింపబడితే ఉపాధ్యక్షుడికి అధ్యక్ష స్థానం అప్పగించడం ఆనవాయితీ. డిసిసిబితో పాటు కూరాకుల నాగభూషణం వెంకటాయపాలెం పిఎసిఎస్ అధ్యక్షుడిగా అక్కడ సొసైటీ సభ్యుడుగా కూడా అవిశ్వాసంతో తొలగింపబడ్డారు. అందువల్ల డిసిసిబి అధ్యక్ష స్థానంలో ఉపాధ్యక్షుడిగా ఉన్న వెంకటేశ్వరరావును కూర్చోబెట్టినట్లే, వెంకటాయపాలెం సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న రావెళ్ళ శ్రీనివాసరావును అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టారు.. డిసిసిబి చైర్మన్‌గా డిసిఓ ఆదేశాలతో బాధ్యతలు చేపట్టిన దొండపాటి



## పోలీసుల అదుపులో ఐదుగురు నక్సలైట్లు

**ఎస్పీ రోహిత్‌రాజు**

2వ పేజీలో...

# పూసపల్లితోనే.. మనుగడ!

**ఇల్లెందు, ప్రభాతవార్త :** మొన్నటి వరకు పూసపల్లి ఓపెన్ కాస్ట్‌పై సందిగ్ధం నెలకొంది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యాజమాన్యం సందిగ్ధాన్ని పటాపంచలు చేస్తూ పూసపల్లి ఓసీని ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు అన్ని అనుమతులు వచ్చినప్పటికీ కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం. మార్చినెలలో ఓసీ ఓబీని తీసే ప్రక్రియను ప్రారంభించే అవకాశమున్నట్లు యాజమాన్యం నుంచి అందుతున్న సందేశం. ఉపరితలగని ప్రారంభమైతే 20ఏళ్ల పాటు జీవితకాలముండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఇల్లెందు ఏరియా మనుగడకు జీవం పోసినట్లు అవుతుంది.

**ఓసీ ప్రారంభమైతే 20 ఏళ్లపాటు జీవితకాలం**

**మార్చిలో ప్రారంభమవుతున్న సింగరేణి యాజమాన్యం**

**ఏరియా కార్మికులంతా పూసపల్లిపైనే పెట్టుకున్న ఆశలు**

**ఇల్లెందు మనుగడ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కోరం**



2వ పేజీలో...

# పూసపల్లితోనే మనుగడ!

(మొదటి పేజీ తరువాయి..)

మొదట జేకేఓసీ విస్తీర్ణం చేస్తామని సింగరేణి వర్గాలు చెప్పాయి. ఆ తర్వాత పూసపల్లి ఓసీగా నామకరణం చేశారు. పూసపల్లి ఓసీ ప్రారంభమైతే అన్నం తిన్నేగిన్నలాగ బొగ్గుఉందని అధికారులు నిర్ధారించారు. సుమారు 20ఏళ్లపాటు జీవితకాలం ఉంటుందని స్పష్టం చేశారు. పూసపల్లి ప్రారంభమైతేనే ఇల్లెందు మనుగడకు ముందడుగు వేసినట్లు అవుతుంది. పురిటిగడ్డైన ఇల్లెందుకు అండర్‌గ్రౌండ్ మైన్ లేకపోవడం గమనార్హం. ఓసీ ప్రారంభమైతేనే ఇక్కడ కార్మికులు ప్రశాంతంగా ఉండవచ్చు. లేకపోతే బదిలీలు ఉండవచ్చని అంచనాకు వచ్చారు, అందుకే పూసపల్లిని తెరమీదికి తీసుకొచ్చి ఇల్లెందు మనుగడను కాపాడాలని యాజమాన్యం ఓ నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం ఇల్లెందు ఏరియాలో 640 మంది కార్మికులు మాత్రమే ఉన్నారు. టేకులపల్లి మండలం కోయగూడెం ఓసీలో సుమారు 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇది ఇల్లెందు ఏరియా పరిధిలోకి వస్తుంది. ప్రస్తుతం జేకే ఓసీలో బొగ్గునిల్వలు లేవు. ఫలితంగా పూసపల్లి ఓసీని ప్రారంభించాల్సి ఉంది. లేనిపక్షంలో కార్మికులకు స్థాన చలనం తప్పదు. ఓసీ మార్చి లో ప్రారంభమవుతుందని అంతా ఎదురు చూపులు చూస్తున్నారు. ఆదిశగా యాజమాన్యం ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తుంది.

**-ఓసీగా మారనున్న అండర్‌గ్రౌండ్‌మైన్**

పూరాతనమైన చరిత్ర. దగ్గర దగ్గర లక్షకుపైచిలుకు కార్మికులు పనిచేసిన అండర్‌గ్రౌండ్‌మైన్. అనేక ప్రమాదాలు చవిచూసిన బొగ్గుబావి. లాంతర్లతో వెళ్లి బొగ్గు వెలికితీసిన చరిత్ర. ఇది 21 అండర్‌గ్రౌండ్‌మైన్. ఒకప్పుడు దీన్ని దక్కన్ కంపెనీలో స్టేట్‌ఫిట్, 21మైన్‌గా పిలిచారు. సుమారు 120 సంవత్సరాల చరిత్ర ఈ మైన్ సొంత. అనేక పొరలు బొగ్గు వెలికి తీశారు. 11ఫ్యానల్లు ఇప్పటి వరకు బొగ్గు వెలికి తీసి గనిని నిలిపివేశారు. ఖర్చుతో కూడుకున్న పరిస్థితి ఉండటంతో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. సుమారు 300 మంది పనిచేసినప్పటికీ కేవలం 300 నుంచి 400 టన్నుల బొగ్గును వెలికితీసే పరిస్థితి ఉంది. నెలకు రూ.2కోట్లు నష్టం వాటిల్లుతుందని యాజమాన్యం గనిని మూసివేసింది. కార్మికులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేసింది. వయసు పైబడిన వారిని జేకే, కేవోసీకి అనుసందానం చేస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి పూసపల్లి ఓసీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఇల్లెందులో ఉన్న జేకే-5ఓసీలో బొగ్గు ఉత్పత్తి కావడం లేదు. వాస్తవం చెప్పాలంటే 9000టన్నులు ప్రతి రోజు ఉత్పత్తి కావాల్సి ఉంది. ప్రస్తుతం ఆపరిస్థితి లేదు. ప్రత్యామ్నాయం ఏంటంటే పూసపల్లి మాత్రమే. పూసపల్లి ప్రారంభమైతే 15 నుంచి 18వేల టన్నులు ప్రతి రోజు ఉత్పత్తి కానున్నట్లు అధికారుల ద్వారా తెలుస్తుంది. టేకులపల్లి మండల కేవోసీలో రోజుకు 12వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి అవుతుంది. ఇది పునరావృతం కావాలంటే ఇల్లెందులో పూసపల్లి అనివార్యమని స్పష్టమవుతుంది.

**-ఇల్లెందు మనుగడను కాపాడుతాం: ఎమ్మెల్యే**

ఇల్లెందు ఏరియా మనుగడను కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉంది. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లెందును ఉన్నత శిఖరాల్లో ఉంచాల్సిన అవసరం ఆసన్నమైంది. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకోసం ఏ నిర్ణయమైనా తీసుకుంటుంది. ఇల్లెందు ఏరియా కార్మికులు ఈ విషయం దృష్టిలో పెట్టుకునే ఐఎన్‌టీయూసీని గెలిపించారు. వారి నమ్మకాన్ని ఒమ్ము చేయను. ఆయా శాఖ మంత్రులు, అధికారులతో చర్చించి, సీఎండీతో మాట్లాడి పూసపల్లి ఓసీ త్వరగా ప్రారంభమయ్యేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరలో బొగ్గుట్ట మనుగడను కాపాడేందుకు ప్రజాప్రతినిధిగా తనవంతు వందకు వంద శాతం ప్రయత్నం చేస్తా.

# ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నిక అధికారి , పోలీస్ కమిషనర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః**

ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. అనంతరం అధికారులతో కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో వాడిన పెన్సింగ్‌ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7అసెంబ్లీ సెగ్మెంట్‌లు, పోస్టల్ బ్యాలెంట్‌లకు గదులు సిద్దం చేయాలన్నారు. 25అగ్నిమాపక పరికరాలు ఇప్పటికీ ఇక్కడే ఉన్నట్లు, అధనంగా కావాల్సిన వాటి ఏర్పాట్లు స్ట్రాంగ్ రూమ్‌లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రిషిప్షన్ కేంద్రాల బాధ్యులు ఉత్తర్వులు సిద్దం చేయాలన్నారు. పోలింగ్, రిషిప్షన్‌కి వేరు వేరు సిబ్బందిని నియమించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ కేంద్రాల సిబ్బందికి తగు శిక్షణా ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీవోలను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. ఈఆరి కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం ఉండనున్నట్లు ఆయన తెలిపారు. ఒకే భవనంలో 7సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్‌కు వెళ్ళేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్‌ల వారీగా కలర్ కోడ్‌తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్లు పేరు వాటిపై ప్రింట్ చేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ, సెక్టార్ అదికారుల నియామకం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డెటా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ.... పార్కింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, ప్రవేశం, నిష్క్రమణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవిఎంల రవాణా సందర్భంలో భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చ్యలు చేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డి మధుసూదన్ నాయక్, రాంబాబు, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు జి గణేష్, అశోక్ చక్రవర్తి, మధు, ఎడ్సిసి ఎం రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అదికారి హరికిషన్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎలత, జిల్లా అగ్ని మాపక అధికారి జయప్రకాష్, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ తహాశీల్దార్ రామకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# బంద్ సక్సెస్..!

(మొదటి పేజీ తరువాయి..)

కొందరు విద్యార్థులు ఆటోలలో ప్రయాణం చేసే క్రమంలో ఆందోళనకారులు ఖమ్మం రూరల్ మండలంలోని కాసిరాజుగూడెం వద్ద అడ్డుకున్నట్లు సమాచారం. ట్రేడ్ యూనియన్ నాయకులు స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టంగా తెలపడంతో విద్యార్ధులకు ఇబ్బం దులు కలగకుండా చూడాలని స్పష్టంగా తెలపడంతో విద్యార్థులకు ఎక్కడా కూడా ఆటంకాలు ఎదురు కాలే దు. ఖమ్మం నగరంలో వివిధ పార్టీలకు చెందిన అనుబంధ ట్రేడ్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, ఇల్లందు, పిన పాక, భద్రాచలం, అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలో బంద్ ప్రభావం కనిపించింది. సాయంత్రం నుండి యథావిధిగా వ్యాపార వాణిజ్య సముదాయాలు, వాహనాల రాకపోకలు కొనసాగాయి.

**- దేశ వ్యాప్త సమ్మె....**

ఈ నెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌నకు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈ బద్ పిలుపునకు పలు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు మద్దతునిచ్చాయి. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ బంద్ కొనసాగింది. భారత్‌బంద్‌తో పాటు మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దేశవ్యాప్తంగా ప్రధాన రహ దారులపై రైతులు భారీగా 'చాక్క జామ్'లలో పాల్గొన్నారు. 4 గంటల పాటు రాష్ట్ర జాతీయ రహదారులను మూసివేశారు. రైతులు ప్రధానంగా రైతులకు పింఛన్లు అందించాలని, పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, పాత పెన్షన్ పథకాన్ని పునర్దురించాలని, కార్మిక చట్టాల సవరణలను ఉపసంహరించుకోవాలనే ప్రధాన డిమాండ్లతో రైతులు ప్రస్తుతం ఉద్యమబాట పట్టారు. వీటితో పాటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, శ్రామిక శక్తిని కాంట్రాక్ట్ చేయవద్దని, ఉపాధికి హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**- భారత్ బంద్ ప్రభావం...**

గ్రామీణ భారత్ బంద్ కారణంగా గ్రామాల్లో ఆటోలు బంద్ బాట పట్టారు. రవాణా, వ్యవసాయ కార్యకలాపాలు, ఉపాది హామీ గ్రామీణ పనులు, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామాల్లోని దుకాణాలు, గ్రామీణ పారిశ్రామిక, సేవా రంగ సంస్థలు మూతపడ్డాయి.

# లక్ష్యాలను సాధించాలి

**స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**

**ఖమ్మం,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః**

బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్ధేశిత లక్ష్యాలను సాదించాలని స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్దాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్దాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.... అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు త్వరితగతిన చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. 2023-24 వార్షిక ఋణ ప్రణాళికలో ఇప్పటివరకు రూ. 2881కోట్లు స్వల్ప కాలిక పంట ఋణాలుగా అందజేయడం జరిగిందని, వ్యవసాయ ఋణాలను సకాలంలో చెల్లించేలా అధికారులు క్షత్రస్దాయిలో శ్రద్ద కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్య, చిన్న, మధ్య స్దాయి పరిశ్రమలకు గాను రూ. 1284కోట్లు ఇవ్వడం జరిగిందని, వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్రస్దాయిలో శ్రద్ద కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య, స్దాయి పరిశ్రమలకు గాను రూ. 1284కోట్లు ఇవ్వడం జరిగిందని విద్యా ఋణాలుగా రూ. 29కోట్లు, గృహ ఋణాలుగా రూ.35కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాదాన్యతా రంగాలకు మొత్తంగా రూ. 6135కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు రూ. 2648కోట్లు అందించినట్లు మొత్తంగా జిల్లాలో రూ. 8783కోట్లు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందజేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. అర్హల ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్‌లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు.

# డీసీసీబీ చైర్మన్‌గా దొండపాటి

(మొదటి పేజీ తరువాయి..)

వెంకటేశ్వరరావు, మధిర మండలం ఖమ్మంపాడు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా, డిసిసిబి డైరెక్టర్‌గా ఆ తర్వాత డిసిసిబి ఉపాధ్యక్షుడిగా ఎన్నికై ఇప్పటివరకు కొనసాగారు. కాగా శుక్రవారం ఆయన డిసిసిబి అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆయన పూర్తిస్థాయి అధ్యక్షుడిగా కొనసాగాలంటే మళ్ళీ డిసిసిబి అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ నిర్వహించాల్సి ఉంది. సాధారణంగా డిసిసిబి అధ్యక్ష ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్నిక జరగాల్సి ఉంటుంది. అప్పటివరకు దొండపాటి అధ్యక్షుడిగా కొనసాగుతారు. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ దోండపాటిని అధ్యక్షుడిగా ఉంచదలుచుకుంటే ఆయనే అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉంది. లేదా కాంగ్రెస్ పార్టీ ఇతర డైరెక్టర్ల నుంచి మరెవరినైనా ఎన్నిక చేసే అవకాశం కూడా ఉంది.

**-డీసీఎంఎస్ చైర్మన్‌గా రాయల**

ఇదిలా ఉంటే డిసిసిబితో పాటే డీసీఎంఎస్ చైర్మన్‌గా ఉన్న రాయల శేషగిరిరావుపై కూడా అనర్హత వేటు వేసి పదవి నుంచి దించి వేశారు. అయితే ఆయన కోర్టు నుంచి స్టే తెచ్చుకునే లోపు లోనే డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడిగా ఉనన కొత్వాల శ్రీనివాసరావును అధ్యక్షుడిని చేసి సీట్లో కూర్చో పెట్టారు. కాగా శేషగిరిరావు తనకు కోర్టు స్టే వచ్చినందున సీటు తనదే. తానే అధ్యక్షుడు ఉంటూ సీటు ఖాళీ చేయాలంటూ పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా రెండు రోజుల క్రితం కోర్టు శేషగిరిరావుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. దాంతో పూర్తిస్థాయిలో మళ్లీ రాయల శేషగిరి రావే డిసిఎంఎస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. డిసిసిబి అధ్యక్షుడి అవిశ్వాసం విషయంలోనే కోర్టు అధ్యక్షుడికి వ్యతిరేకంగా, అవిశ్వాసానికి అనుకూలంగా, తీర్పునివ్వడంతో డిసిసిబి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం ఏర్పడింది.

**-అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో ...!**

డీసీసీబీ అధ్యక్ష పదవి ఎవరిని వర్తిస్తుందో మరి కొద్ది రోజుల్లో తేలిపోతుంది. డీసీసీబీ అధ్యక్షుడి పదవి కోసం అనేకమంది ఆశావాహులు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో ముందు వరుసలో తుళ్ళూరి బ్రహ్మయ్య పేరు వినిపిస్తుండగా, మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్ పేరు కూడా అనూహ్యంగా తెరమీదకు వచ్చింది. అయితే ఆయన రాష్ట్ర స్థాయి పదవిని ఆశిస్తున్నందున డీసీసీబీ అధ్యక్ష పదవి తీసుకుంటారా, లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇక బీసీ నాయకుల్లో మేకల మల్లిబాబు యాదవ్, సైదాబాబు పేర్లతో పాటు మరికొన్ని వినిస్తుండగా ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న ఉపాధ్యక్షుడు కూడా ఇటీవల టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరినందున తనకే అవకాశం కల్పించాలని కూడా కోరుకుంటున్నారు. వీరు కాక మరి కొంతమంది చైర్మన్ పదవి కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అదృష్టం ఎవరికి దక్కుతుందో వేచి చూడాలి.

# పోలీసుల అదుపులో ఐదుగురు నక్సలైట్లు

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**

జిల్లాలోని ఇల్లెందు మండలం పూసపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో ఎన్‌డీ పార్టీకి చెందిన సాయుధులైన నక్సలైట్లు శుక్రవారం సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతంలో సోదా చేస్తుండగా కొందరు సాయుధులైన నక్సలైట్లు పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు వారిని వెంబడించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామగుండాల గ్రామానికి చెందిన కుర్సం వంజయ్య అలియాస్ అశోక్ అదే జిల్లా కొత్తగూడ మండలం ఎంచన్‌గూడెం గ్రామానికి చెందిన దనసరి సమ్మయ్య అలియాస్ గోపి అలియాస్ గోపన్న, బయ్యారం మండలం ఈసలాపురం మిరానయలపెంట గ్రామానికి చెందిన సనగేపొంగుల ముత్తయ్య అలియాస్ మల్లన్న అలియాస్ మనోజ్, బయ్యారం గ్రామం ముస్తఫానగర్ స్ట్రీట్‌కు చెందిన షేక్ మదర్ సాహెబ్, కూసుమంచి మండలం జుజ్జులరావ్ పేట గ్రామానికి చెందిన కలకొండ సురేష్‌లు పోలీసుల అదుపులో ఉన్నారు. వీరిని తనిఖీ చేయగా 1 పిస్టల్, 303 రౌండ్లు 16, జిలటిన్ స్టిక్స్ 5, డిటోనేటర్స్ 10, కిట్ బ్యాగులు 4, విప్లవ సాహిత్యం పట్టుబడ్డాయని, ఈ ఐదుగురిని విచారించగా వారు తమ వాంగూల్మలంలో 2023 సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రభుత్వంపై సాయుధ పోరాటం చేయాలని నిర్ణయించుకొని ఒక సాయుధ దళం ఏర్పాటు చేసుకొని గ్రామ గ్రామాన ఎన్డీ ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకున్నారు. పారిపోయిన వారిలో గురుగుంట్ల దేవిరెడ్డి అలియాస్ ఎల్లయ్య, నాయిని కొమరయ్య అలియాస్ కొండన్న, దనసరి సురేష్, క్రాంతి, అబ్బర్ల రాజయ్య, ఉపేందర్ అలియాస్ ఉమర్‌తో పాటు మరికొందరు పోలీసులకు దొరకకుండా పారిపోయారని చెప్పారు. పోలీసులకు దొరకకుండా పారిపోయిన నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని, వారు ఆయుధాలతో సహా పోలీసు వారి ఎదుట లొంగిపోవాలని కోరుతున్నామన్నారు. సాయుధ పోరాటాలు చేసే వారు ఆయుధాలను వదిలి జనజీవనంలో కలిసి ప్రజాస్వామ్య పద్దతిలో పోరాటాలు చేయాలని విజ్ఞపినత చేస్తున్నామన్నారు. ఆయుధాలతో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆయుధాలతో తమ ప్రాంతాల్లో ఎవరైనా సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు ఎవరైనా పరోక్షంగా కానీ, ప్రత్యక్షంగా కానీ సహకరిస్తే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అన్ని అర్హతలుంటే గంటలోపే ఋణం మంజూరు

**- సీనియర్ మేనేజర్ బి. అపురూప**

*తల్లాడ, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

ఋణం ఇవ్వటానికి అన్ని అర్హతలుంటే ఒక గంట వ్యవధిలోనే ఋణం మంజూరవుతుందని యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ బి. అపురూప అన్నారు. సబ్ మేనేజర్ పి. నాగేంద్రబాబు అధ్యక్షతన ఖాతాదారుల సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ఋణం మంజూరుకు ప్రధానంగా ఆధార్‌కార్డు, పాన్‌కార్డుతో పాటు ఋణం తీసుకోవడానికి అర్హతలు అవసరం ఉంటాయని, సివిల్ స్కోర్‌ను బట్టే లబ్ధిదారుడికి ఋణం మంజూరు చేయవచ్చా లేదా అనేది స్పష్టమవుతోందన్నారు. ఒకప్పుడు ముద్ర ఋణాలు నేరుగా ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. నూతన గృహాలకు,



కార్లకు ఋణాలు త్వరితగతిన మంజూరు చేస్తామని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారుల సంక్షేమం కోసం బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. ఖాతాదారులు ఖాతా ప్రారంభించిన రోజే ఇన్సూరెన్సులతో పాటు క్రెడిట్‌కార్డు, రూపే కార్డులు వాడుకున్నట్లయితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, ఈ విషయం చాలా మందికి తెలియదని గుర్తు చేశారు. సబ్ మేనేజర్ పి. నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని, ఖాతాదారులు ఏమైనా సూచనలు చేస్తే పాటిస్తామని అన్నారు. ఇంటి ఋణం తీసుకుని ప్రతి నెలా సక్రమంగా చెల్లిస్తున్న మారెళ్ళ మణిను మేనేజర్, సిబ్బంది ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గజేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ జి. మోహన్, క్యాషియర్ రామకృష్ణ, సురేష్, పి. శ్రీనివాస్, సుధానాయుడు, నాగలక్ష్మి, అనుమోలు సర్వేశ్వరరావు, మారెళ్ళ మల్లికార్జునరావు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 299 లకే మేడారం ప్రసాదం ఆర్టీసీ ద్వారా నేరుగా భక్తుల ఇళ్లకు



*సత్తుపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త:*

మేడారం సమ్మక్క,సారలమ్మ జాతర మహోత్సవాలకు వెళ్లలేని భక్తులకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో డిపో పరిధిలోని భక్తులకు రూ. 299 లకే భక్తులకు ఇళ్లకే నేరుగా ప్రసాదాన్ని అందించే సదుపాయాన్ని ఆర్టీసీ కల్పించింది. మేడారం సమ్మక్క, సారలమ్మను ప్రత్యక్షంగా దర్శించుకోలేని భక్తుల సౌరార్యార్థం శుక్రవారం స్థానిక డిపో కార్యాలయంలో సమ్మక్క, సారలమ్మ ప్రసాద పంపిణీకి సంబంధించిన పేటీఎం క్యూఆర్‌కోడ్ పోస్టర్‌లను డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మున్సీర్ పాషాతో డిఎం రాజలక్ష్మీ ఆవిష్కరించారు. మేడారం గద్దెల వద్ద నుండి పంపిణీ చేస్తున్న ప్రసాదంలో బంగారం (బెల్లం) పసుపు, కుంకుమ ఉంటుందని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ జాతర అనంతరం ఈనెల 26 నుండి ముందుగా బుకింగ్ చేసుకున్న భక్తులకు ఈ ప్రసాదాన్ని అందించనున్నట్లు డిఎం రాజ్యలక్ష్మీ తెలిపారు. భక్తులు నేరుగా పేటిఎం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించుకొని బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఫోన్: 9154298585 గానీ, 9154298594 నెంబర్లను సంప్రదించాలని డిఎం తెలిపారు.

### ఆర్టీసీ కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ డా. మట్టా :



వేం డారం లో జరుగు తున్న సమ్మక్క, సారలమ్మ మహోన్నతమైన జాతర ఉత్సవాలకు సత్తుపల్లి డిపో నుండి వెళ్తున్న ఆర్టీసీ కార్మికులకు ఆశా స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు డా. మట్టా దయానంద్ శుక్రవారం ఓటర్ బాటిల్స్‌ను ఉచితంగా అందించారు. వారం రోజులపాటు మేడారంలో జాతర జరిగే ప్రాంతంలో ఉండి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సత్తుపల్లి డిపో సిబ్బందిని డా. దయానంద్ ఈ సందర్భంగా అభినందించారు. సత్తుపల్లి డిపోను డిఎం రాజ్యలక్ష్మీ చొరవతో లాభాల బాటలో నడిపిస్తున్నారని, మునుముందు కూడా డిపో లాభాల బాటలో కొనసాగించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది మేడారం జాతర వెళ్లే సిబ్బంది ఆశా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్‌ను ఉచితంగా అందించే భాగంలో ఈ ఏడాది కూడా అదే సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆర్టీసీ కార్మికులకు బాటిల్స్ అ౦దించడం జరిగిందని దయానంద్ అన్నారు. అనంతరం డిఎం రాజ్యలక్ష్మిని డా. దయానంద్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, మెకానికల్ ఇంజనీర్ సిలవేరు సాహితి, ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగి గద్దం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు మందపాటి ముత్తారెడ్డి, చల్లగుళ్ల నర్సింహారావు, అలవాల కరుణాకర్, పింగలి శామ్యుల్, దూదిపాల రాంబాబు, రామకృష్ణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతన చట్టం అమలుచేయాలి




*కల్లూరు, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

కార్మికులకు కనీస వేతన చట్టం అమలుచేయాలని కోరుతూ ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, నిత్యావసర సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలని, ప్రతి నెలా 5వ తేదీలోపు బిల్లులు, వేతనాలు, కోడిగుడ్లు, బిల్లులు చెల్లించాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, భీమా సౌకర్యం కల్పించాలని, ఋణ లక్ష్యాలను తగ్గించాలని, గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం చట్టం అమలుచేసి, ప్రతి నెలా బకాయిలు లేకుండా చెల్లించాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలో డిటి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, రమాదేవి, జ్యోతి, నాగమణి, విఓఏలు వేము నాగమణి, షహనాజ్ బేగం, ఫాతిమా, మణి, పంచాయితీ వర్కర్ల రాజశేఖర్, మల్లేష్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు విధులు బహిష్కరించి రోడ్డుపై ర్యాలీ నిర్వహించి, ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన కమీషనర్



*కల్లూరు, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషిచేయాలని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. శుక్రవారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీస్‌ల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తాత్సారం చేయవద్దన్నారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రఘు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సింగరేణిలో బంధ్‌కు పిలుపునిచ్చిన ఏఐటియుసి నాయకులు



*సత్తుపల్లి,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త:*

భారతదేశ బంధ్ పిలుపులో భాగంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు మరియు కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో సత్తుపల్లి డిస్పెన్సరీలో ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 26 వేలు చెల్లించాలని 4 లేబర్ కోడ్‌లు విభజించిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కనీస వేతన జీవోను సవరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వి ధానాన్ని రద్దు చేసి అందరిని పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్‌లతో ఏఐటియుసి సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. సుధాకర్,వైస్ ప్రెసిడెంట్ ధార భీమయ్య, కోశాధికారి బి.నర్సింహారావు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాశరావు, ఫిట్ కార్యదర్శి జి. నర్సింహారావుల ఆధ్వర్యంలో మేనేజర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ ఆర్యక్రమంలో ఆ సంఘం నాయకులు అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, ఉపేంద్రాచారి, తాండవ కృష్ణ, బి. శేఖర్, మల్లిఖార్జునరావు, బాలసుబ్రహ్మణ్యం, యాకూబ్‌పాషా, జయరాజు, కంచె శ్రీనివాస్, వినయ్ కుమార్, శామంత్, వెంకటేశ్వర్లు, భద్రు, కోటి,రమణ, శ్రీనివాసర్, బన్ను, తదితరుల నిరసరన తెలిపారు.

## ఎమ్మెల్యే చిత్రా పటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్థులు



*సత్తుపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఎమ్మెల్యే డా . రాఘమయి దయానంద్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో ఓపెన్ కాస్టు గనుల వల్ల ఉత్పత్తి అయిన బొగ్గును శైలో బంకర్‌ల ద్వారా లోడింగ్ సమయంలో వచ్చే దుమ్ము, దూలి వల్ల కిష్టారం, అంబేద్కర్ కాలనీ వాసులు పడుతున్న అవస్థలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లడం పట్ల కిష్టారం గ్రామస్థులు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. సత్తుపల్లి ప్రాంతంలో జేవీఆర్, కిష్టారం, ఓపెన్ కాస్టు గనులు ఏర్పాటు చేసిన దగ్గర నుండి తాము దుమ్ము, దూలితో పాటు ఓసిలో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల పడుతున్న ఇబ్బందులను గతంలో ఎవరూ మా సమస్యలు పట్టించుకోలేదని, తొలి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టిన తొలి మహిళా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మేము పడే ఇబ్బందులను పరిష్కరించాలని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లడం పట్ల కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, పంచాయతీ ఉప సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంతోషంవ్యక్తం చేశారు.




# భద్రాద్రిలో బంద్ విజయవంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీ సభ నిర్వహించారు. అనంతరం ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా యూ.బీ రోడ్డు నుండి స్థానిక వ్యాపార సముదాయాల మీదుగా నెహ్రూ మార్కెట్ వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సభకు సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, వ్యకాస జిల్లా అధ్యక్షుడు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా భద్రాచలం పట్టణంలోని వ్యాపారులు, కార్మికులు,




ఉద్యోగులు, హోటల్ యజమానులు, ఆర్టీసీ ఉద్యోగులు స్వచ్ఛందంగా బంద్ పాటించి సమ్మెలో పాల్గొని బంద్‌ను జయప్రదం చేశారు. ఈ సమ్మె కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, అందరూ కలిసి దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నందున ఈ సమ్మె అనివార్యంగా అందరూ కలిసి దేశవ్యాప్తంగా పిలుపునిచ్చి ఆ సమ్మె గ్రామీణ బంద్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక కార్మిక సంఘాలు, రంగాల కార్మికులు పాల్గొనగా, వ్యకాస నాయకులు గడ్డం స్వామి, భీమవరం వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకట రామారావు, పీ.సంతోష్, చంద్రలీల, వెంకటలక్ష్మి,జాకి, వేణు, నరసింహాచారి, మధు, అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, కాపుల రవి, రమ, కృష్ణ, నాగరాజు, లలిత, విజయలక్ష్మి, సావిత్రి, శివమ్మ, వెంకట నరసమ్మ, శ్రీను, సాయి, నరసింహారావు, అర్జున్, రాజబాబు, కిషోర్, సాయి, చంటి, ఆది, శ్రీను, గంగ పోసి, మైనార్టీ సంఘం నాయకులు మునాఫ్, షఫీ, సందాని, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం జీపీలో డీఆర్‌సీసీ నిర్వహణ నిమిత్తం టెండర్ల ఆహ్వానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీ నందు డీఆర్‌సీసీ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు, మెషిన్ సప్లై నిమిత్తం ఈ నెల 21వ తేదీన టెండర్లకు టెండర్‌దారులను ఆహ్వానిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

## గవర్నర్ అవార్డు గ్రహీత మురళికి సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గవర్నర్ అవార్డు గ్రహీత, సేవా రత్న అవార్డు అందుకున్న మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళిని బండారు చంద్రరావు (బీసీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. భద్రాచలం డివిజన్‌లో అనేక మందికి రక్తదానం సహాయం చేసిన మురళి సేవలు మరువలేనివని, అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేసిన మురళిని సన్మానించడం జరిగిందని బీసీఆర్ ట్రస్ట్ రాష్ట్ర బాధ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, కన్వీనర్ బండారు శరత్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, గడ్డం స్వామి, బీ.వెంకటరెడ్డి, వై.వీ.రామారావు, పీ.సంతోష్‌కుమార్ ఎస్.భూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3 నుండి రాజీవ్‌గాంధీ అంతర్‌రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్

**-క్రికెట్ పోటీల పోస్టర్‌ను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే వీరయ్య**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో మార్చి 3 నుండి రాజీవ్‌గాంధీ 3వ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం మాజీ భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారత ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ పేరు మీద నిర్వహిస్తున్న ఈ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, చింతిరాల రవికుమార్, నక్క వెంకన్న, అడబాల వెంకటేశ్వరరావు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

**-టోర్నీలో విజేతకు రూ.50వేలు నగదు పురస్కారం**

రాజీవ్‌గాంధీ మూడవ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతకు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.25వేలు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌కు రూ.5వేలు, ప్రతి మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డును ఇస్తున్నట్లు రాజీవ్‌గాంధీ మూడవ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పొదెం వీరయ్య యువసేన అధ్యక్షుడు, టీపీసీసీ ఎస్టీ డిపార్టుమెంట్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్, బసవరాజు తెలిపారు. టెన్నిస్‌బాల్‌తో మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించారు. టోర్నమెంట్‌లో ఆడుటకు ఆసక్తి గల క్రికెట్ జట్లు ఫిబ్రవరి 28 నాటికి తమ ఎంట్రీ ఫీజును 9493674170, 9951236540 నెంబర్లకు ఫోన్ పే ద్వారా పంపించాలని ఆయన సూచించారు.

## భద్రాచలం నుండి మేడారం వెళ్ళే భక్తులకు తీపికబురు !

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం నుండి మేడారం వెళ్ళు భక్తుల కొరకు ఆదివారం ఉదయం 6 గంటల నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును నడుటకు నిర్ణయించినట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిక్కెట్ వెల పెద్దలకు రూ.300లు, పిల్లలకు రూ.160లు కేటాయించడం జరిగిందని కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సమ్మెకు ఉపాధ్యాయుల సంఘీభావం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త ఒక రోజు సమ్మెకు సంఘీభావంకు పట్టణంలోని జగదీష్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల, మహాత్మాగాంధీ జ్యోతిభాపూలే గురుకులం పాఠశాల, కేజీబీవీ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట పాఠశాల, తెలంగాణ మైనార్టీ గురుకులం పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్ అధ్యక్షుడు జే.శ్రీను, ఉపాధ్యక్షుడు ఎం.రమేష్‌చంద్, ఎస్.ఆశాలత, సీనియర్ నాయకులు ఎస్.ఎన్.వీ.ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శులు ఎ.రమేష్, బీ.పూర్ణ, టీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ వీ.రంగయ్య, మైనార్టీ ప్రిన్సిపల్ రమేష్‌లాల్, కేజీబీవీ ఎస్‌వో లీల తదితరులు పాల్గొన్నారు.

## బీపీఎల్‌లో రాములోరి పెళ్ళి కొరకు గోటి తలంబ్రాలు వలిచే ప్రక్రియ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : శుక్రవారం రథసప్తమిని సందర్భంగా బీపీఎల్ ఎంప్లాయిస్ కాలనీ, అమ్మవారి సన్నిధిలో లలితా విష్ణు సహస్ర నామాలు చదువుకుని, శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే విజయ మంత్రాన్ని 11 సార్లు జపిస్తూ హరే రామ హరే రామ రామ రామ హరే హరే ! హరే హరే కృష్ణ హరే కృష్ణ అనే భగవత్ నామాన్ని మనస్సులో జపిస్తూ భద్రాద్రి రాములోరి పెళ్ళి కొరకు గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమాన్ని ఉదయం 11 నుండి 12.30 వరకు నిర్వహించారు. ఈ తలంబ్రాలు మార్చి 24వ తేదీ భద్రాచలంలో నిర్వహించు వసంతోత్సవంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం అప్పజెప్పడం జరుగుతుంది. దివ్యజీవన సంఘం భద్రాద్రికొత్తగూడెం, సాతేపురం శాఖ వారు, శ్రీలలితా మాతృమండలి వారిచే నిర్వహించారు. చక్రధర్, చింతకాల దేవుడు, ధర్మజాగరణ నుండి ఎంవీ సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

## అత్యధిక దిగుబడులతో రైతుల ఇంటా కాసుల వర్షం

**-ఎకరానికి 50 టన్నులకు పైగా దిగుబడులు సాధించిన రైతులకు అవార్డులు**

**-మొత్తం 26 మంది రైతులకు ఏరియా వైజ్‌గా అవార్డులు**

**మీ బంజార భూములను సస్యశ్యామలం చేసుకోండి**

**-ఐటీసీ ఉన్నతాధికారులు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : ఆసియా ఖండంలో అతిపెద్ద పేపర్ కర్మాగారంలో ఉన్నటువంటి ఐటీసీ పీఎస్‌పీడీలో ప్లాంటేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రైతు సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జామాయిల్ పంటలో అత్యధిక దిగుబడి వచ్చిన రైతులన్ని గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఐటీసీ ఉన్నతాధికారులతో పాటు మూడు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న పలువురు రైతులతో పాటుగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణమ్మ కూడా రైతు సదస్సులో పాల్గొన్నారు. నేను స్వయంగా పంట వేసి లాభపడ్డ అంటూ భద్రాద్రికొత్తగూడెంలోని ఒక బంజారా రైతు సభలో తోటి రైతులతో తన అనుభవాలను పంచుకున్నాడు. ఇంకొక రైతు మాట్లాడుతూ .. జామాయిల్ పంట నా ఇంటి రూపు రేఖల్ని మార్చివేసిందని, మొదటి కలపతో వచ్చిన డబ్బుతో కూతురు పెళ్ళి జరిపించానని, రెండవ సారి వచ్చిన రాబడితో బహుళ అంతస్తు భవనాన్ని నిర్మించుకోవడానికి కారణమైందని ఒక రైతు తెలిపారు. రైతు అడిగిన ప్రశ్నకు మార్కెటింగ్ మేనేజర్ సురేష్‌రెడ్డి సమాధానం ఇస్తూ క్లోనింగ్ మొక్కల యొక్క వేర్లు లోపల రెండు అడుగులు తిన్నగా, మూడు అడుగుల వరకే అడ్డంగా వెళ్తాయని అక్కడే ఉన్న నీటి వనరులు ఉపయోగించుకుంటాయని, రవ్వభావ పరిస్థితులను తట్టుకోగల సామర్థ్య ఈ మొక్కలకు ఉంటాయని అన్నారు. ప్లాంటేషన్ విభాగపు అధికారి విశ్వకర్మ మాట్లాడుతూ .. ఉన్నత వంగడాలతో సృష్టించిన క్లోనింగ్ మొక్కలను సబ్సీడీతో రైతుకు రెండున్నర రూపాయలకు అందించడం జరుగుతుందని అదే ప్రైవేటు నర్సరీలో అయితే నాలుగు నుండి 5 రూపాయలు కొనుగోలు చేయాల్సి వస్తుందని, 20 కిలోమీటర్ల రేడియస్ పరిధిలో ఉన్న రైతులకు ఆ మొక్కలను ఉచితంగా అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, కిలోమీటర్లు పరిధిలో ఉన్న రైతులకు రూపాయికే మొక్కలు అందించను న్నట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం 35000 హెక్టర్స్, 2023 -2024 సీజన్‌లో దాదాపు 5 కోట్ల మొక్కలు సబ్సీడీతో రైతులకు అందించామని పేర్కొన్నారు. ఐటీసీ సీఈవో వద్దిరాజు కులకర్ణి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మీతో నిన్న ఐటీసీ ఉంది రేపు ఉంటుంది తరతరాలు ఐటీసీ మీ వెంట ఉంటుంది మీకు ఇచ్చే మొక్కకు సబ్సీడీ తోడ్పాటుతో పాటు, మేము కలపకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ, కొత్త వంగడాలను మీకు అందిస్తూ అధిక దిగబడుల కోసం సరైన సూచనలు సలహాలతో రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, డివిజనల్ ప్లాంటేషన్ అండ్ రా మెటీరియల్ వైస్ ప్రెసిడెంట్ సునీల్‌పాండే, ఐటీసీ యూనిట్ ఫైనాన్స్ హెడ్ రాజశేఖర్, రా మెటీరియల్ హెడ్ అమిత్‌సింగ్, పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు ఉపాధ్యాయుల మద్దతు

*బోనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో ఆయా పాఠశాలల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, మండలాధ్యక్షులు భూపతి ప్రీతం మాట్లాడుతూ రైతులపై నిర్బంధాన్ని ఆపాలని, తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్లు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులను జిఎస్‌టి పరిధిలోకి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను, అమ్మకాలను నిలిపేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని,





విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, విద్యుత్ చట్టసవరణ ఉపసంహరించుకోవాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయాలని, ఆదాయ పన్ను స్లాబ్‌లను సవరించాలని, పొదుపు మొత్తాలపై రాయితీ పరిమితిని పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు చంద్రప్రసాద్, జిల్లా నాయకులు సద్దాబాబు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, ఉపాధ్యక్షురాలు కె.సౌభాగ్యలక్ష్మి, చిన్న రంగారావు, కోశాధికారి కె.రమేష్, మండల కార్యదర్శి నర్సింహారావు, ఏ.పుల్లారఆవు, టి.లక్ష్మి, హెచ్.కోటేశ్వరరావు, వి.మురళీ, కె.రాణి, ఎం.లవకుశ, కమలాకర్. పిన పుల్లారావు, సైదేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగమహేష్, మురళీ, టిటిపిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, రామరాజు, సత్యజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో గ్రామీణ బంద్ విజయవంతం

*బోనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా వామపక్ష, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బోనకల్‌లో గ్రామీణ భారత్ బంద్ విజయవంతమైంది. సమ్మెలో అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన, పారిశుధ్య, ఆటో కార్మికులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సమ్మెను సంపూర్ణంగా కొనసాగించారు. ఈ సందర్భంగా బోనకల్ ఖమ్మం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల



నాయకులు యంగల ఆనందరావు, దొండపాటి నాగేశ్వరరావు, గాలి దుర్గారావులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రజల, కార్మికుల, రైతుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. రైతు నల్ల చట్టాలను లేబర్‌కోడ్‌లను రద్దు చేసి ఆయా రంగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి తగిన వేతనం అమలు చేయాలని వారు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ విధానానికి స్వస్తి పలకాలని, ఆకాశాన్ని అంటుతున్న ధరలు నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పైడిపల్లి కిశోర్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల చెర్వు కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎం.గిరి, బోయినపల్లి వీరబాబు, బంధం శ్రీనివాసరావు, సిపిఐ మండల నాయకులు బోళ్ల ప్రసాదరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, తెల్లకుల శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రునాయక్, పిల్లలమర్రి అప్పారావు, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, పులుసు రవి, బెజవాడ రోశయ్య, ఖమ్మం బోనకల్ ఆటో వర్కరునస యూనియన్ అధ్యక్షులు మస్తాన్, రవి పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ముగిసిన గ్రామీణ భారత బంద్,

*ఎర్రుపాలెం,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

దేశవ్యాప్తంగా మోడీ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదిరిస్తూ సీపీఎం పార్టీ సీఐటీయు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయితీ సిబ్బంది ఆటో యూనియన్ నాయకులు గ్రామీణ భారత్ బంద్‌లో పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బ్యాంకులు వ్యాపార సముదాయాలను బంద్ చేయించారు. ఎర్రుపాలెం తహాశీల్దార్ కార్యాలయం నుండి రింగు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మధిర నుండి విజయవాడ వెళ్ళు రోడ్డు మార్గంపై రాస్తారోకో నిర్వహించారు. పలు వాహనాలకు అంతరాయం ఏర్పడింది. గ్రామీణ భారత్‌బంద్‌కు పలువురు సహకరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్షులు సగ్గుర్తి సంజీవరావు, వృత్తి సంఘం నాయకులు దూదిగం బసవయ్య, అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు మాధవి, కృష్ణకుమారి, ఆశా




కార్యకర్తల మండల అద్యక్ష కార్యదర్శులు నందు సుధా, మరియమ్మ, మధ్యాహ్నం భోజన కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు శాంతకుమారి, దుర్గాభవాని, గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, గుండ్ల రవి, ఆటో యూనియన్ మండల అద్యక్ష కార్యదర్శులు సుభాని, రసూల్ తదితరులు పాల్గన్నారు.




## ఎస్ఐ, ఎంపిడిఓలను కలిసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు





*బోనకల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండలంలో నూతనంగా ఎస్ఐగా కడకండ్ల మధుబాబు, ఎంపిడిఓగా లకావత్ రాజులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని కమ్యూనిస్టు పార్టీ నాయకులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావులు మదార్యపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలు కాపాడడంలో, మండలాన్ని అభివృద్ధి పథకంలో నడిపించడంలో పార్టీ పక్షాన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మండలాధికారులను కలిసి వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మేఘశ్రీ హస్పిటల్ ప్రముఖ వైద్యులు సాయికుమార్ ఉన్నారు.

## ఘనంగా రథస్తపమి వేడుకలు





*ఎర్రుపాలెం,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

ఓం నమో వెంకటేశాయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్దానం జమలాపురంలో భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నాంటే అందుకు కారణం సూర్యేడే. ఈ కారణంగానే భానుడిని కనిపించే దేవుడని అంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం సూర్యాధనకు ఎంతో విశిష్టత ఉంది. భక్తులు సూర్య జయంతి రోజు ఎక్కువగా పూజిస్తారు. మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిథి నాడు ఈ పర్వదినం వస్తుంది. దీన్నే రథసప్తమి అని కూడా అంటారు. సూర్యుడు 7గుర్రాలపై రథంపై తక్షిణాయనం ముగించి పూర్వోత్తరం దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు వివ్వసిస్తారు. అలాంటి రథసప్తమి సందర్భంగా సూర్య భగవానుడికి ఎంతో ప్రీతికరమైన బెల్లం పాయాసం తయారు చేసి సూర్య భగవానుడికి నివేధించి అనంతరం అట్టి ప్రసాదంను భక్తులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు కె విజయ్‌కుమార్, దేవాలయ వెనుక భాగంలోని ఆర్చి డోనర్ వేజెళ్ల సాయికుమార్, వేద పండితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలంలో అఖిల పక్ష ట్రేడ్ యూనియన్లు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ విజయవంతమైంది. వరంగల్ క్రాస్ రోడ్డులోని ఖమ్మం-సూర్యాపేట రహదారిపై సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా) వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను ప్రశాంతంగా నిర్వహించారు. అదేవిధంగా నాయుడుపేట, వివి.పాలెం, కాచిరాజుగూడెం తదితర ప్రాంతాల్లో బంద్ నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయన సంఘటనలు జరగకుండా ఎసిపి బసవరెడ్డి, సిఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా వరంగల్ క్రాస్‌రోడ్డులో జరుగుతున్న బంద్‌ను సిపి సునీల్ దత్ పర్యవేక్షించారు. పొన్నకల్లు గ్రామంలోని శ్రీచైతన్య కళాశాలలో ఎన్నికల కౌటింగ్ సమావేశం ముగించుకుని వస్తూ మార్గమధ్యలో ఇక్కడ ఆగారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక, కర్షకుల కోసం ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న హక్కులను కాలరాయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈ పోకడలకు అడ్డుకట్ట వేయాలంటే ఓటుద్వారా ప్రజలు సరైన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు



ఆజ్మీరా రామ్మూర్తి, ఎడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, ఏలూరి భాస్కర్, మామిడి శంకరయ్య, వెంపటి సురేందర్, రామిడి రమేష్, దండి రంగారావు, వెంపటి రాము, శ్రీనాథరెడ్డి, సిపిఎం నాయకులు నంద్రప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు వెంకయ్య పాల్గొన్నారు.

## భార్యాభర్తలిద్దరికీ ఉద్యోగాలు

*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలోగల రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న



భార్యభర్తలు కందుల అప్పారావు, కందుల కల్పనలు ఇటీవల విడుదల చేసి గురుకుల బోర్డు ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. వీరి సొంతూరు తల్లాడ మండలం గోపాలరావుపేట, కల్పనకు బిసి వెల్ఫేర్‌లో, అప్పారావుకు ట్రైబల్ వెల్ఫేర్‌లో ఇద్దరూ ఫిజికల్ డైరెక్టర్లుగా ఉద్యోగాలు సాధించారు.

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వస్త్ర దుకాణాలు



*చుంచుపల్లి, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

కేంద్ర బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండలంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార దుకాణాలు జీవీమాల్, సీఎంఆర్, ఇతర బంగారు షాపులలో పనిచేస్తున్న వర్కర్లు, యాజమాన్యాలు దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించాయి. మండలంలో దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల గ్రామీణ భారత బంద్‌కు సంపూర్ణంగా సహకరించిన వ్యాపార వర్గాలకు ఉద్యోగులు పోలీస్‌శాఖ వారికి ఈ సమ్మె భారత్‌బంద్ కార్యక్రమానికి వందలాదిగా కదిలించిన వివిధ రంగాల కార్మికులకు, రైతులకు వనయవసాయ కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మోడీ ప్రభుత్వం బీజేపీ రెండోసారి అధికారులు వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని దాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ, వీరభద్రం, నాగకృష్ణ, సతీష్‌లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర



*జూలూరుపాడు, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పడమటి నర్సాపురం చిలకలగుట్ట వదనద మూడు రోజులుగా సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు తొలిరోజు గద్దెలపై సారలమ్మను, రెండవ రోజు సమ్మక్కను గిరిజన సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి వెదురు గడలతో మేళతాళాల నడుమ గద్దెలపై చేర్చారు. తల్లి కూతుళ్ల ఇద్దరు గద్దెలపై చేరుకోవడంతో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చడంతో భక్తులు అమ్మవార్లకు బంగారం సమర్పించుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుడారాలు వేసుకొని బస చేసి మూడు రోజులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కొత్తగూడెం, చండ్రుగొండ, ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్‌రాజులు అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు.

## బాధ్యతలు చేపట్టిన జెడ్పీ సీఈవో

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*



శుక్రవారం జెడ్పీ సీఈవోగా ప్రసూనరాణి బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆలను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు కలిసికట్టుగా పనిచేసి జిల్లా ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు.

## డీపీఆర్‌వో శ్రీనివాసరావు బదిలీ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*



డీపీఆర్‌వోగా పనిచేస్తున్న శీలం శ్రీనివాసరావును జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార శాఖ ప్రత్యేక కమిషన్ హనుమంతరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన శ్రీనివాసరావును కలెక్టర్ ప్రియాంక ఆల శుక్రవారం సాయంత్రం విధుల నుంచి విడుదల చేశారు. ఆయన స్థానంలో ఇంచార్జిగా సహకార పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్‌ను నియమించారు

## బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి పనితీరు భేష్



*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్త అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులను పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్త సీఎండీ బలరాంతో పాటు డైరెక్టర్లు, కంపెనీ ప్రగతిపై సమీక్షించారు. సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై సీఎండీ బలరాం వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్దతిలో సింగరేణి సంస్థకు కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్‌బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సింగరేణి డైరెక్టర్లు పాల్గొన్నారు.

## హోరాహోరీగా జరిగిన ఖేలో భద్రాద్రి



*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

టీఎన్‌జీవో, జిల్లా యువజన క్రీడల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖేలో భద్రాద్రి క్రీడల ముగింపు కార్యక్రమం కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఘనంగా జరుగుతున్నాయి. రెండోరోజు క్రీడా పోటీల్లో ఉద్యోగులు ఉల్లాసంగా పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తలపడ్డారు. ఎప్పుడూ విధి నిర్వహణలో హడావుడిగా బిజీబిజీగా ఉండే వారు కొంత సేపు ఉల్లాసంగా గడిపారు. టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, కార్యదర్శి కంచర్ల సాయిభార్గవ చైతన్యలు ఈ క్రీడా పోటీలను పర్యవేక్షిస్తున్నారు. ఖేలో భద్రాద్రి పేరుతో క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, శనివారం ముగింపు జరగనేందని, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, సోమయ్య, రామనర్సయ్య, వీరబాబు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టీజీవో సభ్యత్వ నమోదు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతోంది. జిల్లా కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. నాల్గవ రోజు జిల్లాలోని ఐటీడీఓలోని వివిధ జిల్లా విభాగ అధికారులను, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, భద్రాచలం ప్రాంతాల్లోని అధికారులను కలిసి సభ్యత్వం ఇవ్వడం జరిగింది. జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్‌రావు, సీతారామా లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులకు, కలెక్టరేట్‌లోని ఏవో గన్యా, జిల్లా వెటర్నరీ అధికారి పురంధర్, అడిషనల్ డైరెక్టర్లకు, వెటర్నరీ డాక్టర్లకు, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారిణి ఇంద్రాణి, జిల్లా సివిల్ సప్లై అధికారిణి రుక్మిణిదేవి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కోటయ్యకు, ఇంజనీర్లకు, డీఆర్‌డీవో అడిషనల్ డైరెక్టర్ రవి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ పాల్వంచ సబ్ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ ఎం.రాణి, ఎలక్షన్ సెల్ ఇంచార్జి రంగా ప్రసాద్, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ స్వామి, డీఈ మురళి, రాజేష్, సత్యనారాయణ, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో, ఎంపీవో శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది, లెక్చరర్లకు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ దుమ్ముగూడెం లెక్చరర్లకు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఇల్లెందు ప్రొఫెసర్లకు, ఇల్లెందు ఎంపీడీవో,ఇతర విభాగాల అధికారులకు సభ్యత్వాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీజీఓస్ జిల్లా కార్యదర్శితో పాటు ఉపాధ్యక్షుడు ఎం.రమేష్, కనకదుర్గ, ఎండీ ఖాసీం, లైబ్రేరియన్, వెటర్నరీ డాక్టర్ సంతోష్, ఆనంద్‌లు పాల్గొన్నారు.




## మండల వ్యాప్తంగా భారత్‌బంద్ విజయవంతం



*చండ్రుగొండ, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు గురి చేస్తుందంటూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీలు భారత్‌బంద్‌కు పిలుపునివ్వడంతో శుక్రవారం చండ్రుగొండ మండల వ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్‌బంద్ విజయవంతం అయింది. మండల వ్యాప్తంగా అన్ని వ్యాపార సంస్థలు స్వచనచందంగా బంద్‌లో పాల్గొన్నారు. అఖిలపక్ష నాయకులు విద్యాసంస్థలను, బ్యాంకులను, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి



*చండ్రుగొండ, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం అమలు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆటో సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చండ్రుగొండ మండల పరిధిలోని సుమారు 200 మంద ఇఆటో డ్రైవర్లు జాతీయ రహదారిపై తమ ఆటోలతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ప్రయాణాన్ని కేవలం విద్యార్థులకు, 60 సంవత్సరాలు దాటిన వృద్దులకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలన్నారు దాని ద్వారా తమకు కూడా ఉపాధి కలుగుతుందని, ఉచిత ప్రయాణం వల్ల ఇప్పటికే సరిపడా కిరాయిలు లేక కొంత మంది ఆటో డ్రైవర్లు ఫైనాన్సులు కట్టలేక తమ ఆటోలను ఫైనాన్స్ కంపెనీ వారికి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఉచిత ప్రయాణం ఇలాగే కొనసాగితే ఆటో డ్రైవర్లు కనీస ఉపాధి లేక కుటుంబాన్ని పోషించుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఈ కారర్యక్రమంలో కొత్తగూడెం, జూలూరుపాడు, వీఎం బంజర్ అడ్డాలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు, ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బార్ మద్దతు

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*



దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెకు శుక్రవారం న్యాయవాదులు బాసటగా నిలిచారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరపున మద్దతుగా పాల్గొన్నారు. న్యాయవాది ఉపేందర్‌రావు అభ్యర్థనపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాత పూర్వక హామీ మేరకు రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇచ్చే విధంగా చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావిలాల రామారావు, దుండ్ర రమేష్, పిట్టల రామారావు, యుగంధర్, మనోరమ, అన్నపూర్ణ, పుల్లయ్యలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో భారత్‌బంద్ విజయవంతం



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** అఖిలభారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త బంద్ మోడీ సర్కార్‌ని గద్దెదింపే వరకు కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ సంపూర్ణంగా జరిగింది. ప్రజా కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తక్షణం నిలుపుదల చేసే వరకు ఈ పోరాటం ఆగకూడదని అన్నారు. రైతులు పండించే అన్ని రకాల పంటలకు దేశవ్యాప్తంగా కనీస మద్దతు ధర కల్పించి రైతులకు రుణమాఫీ చేసి కార్పోరేట్ సంస్థలు ఎగ్గొట్టిన మొండి బకాయిలు వసూలు చేయాలని కోరారు. రైతులకు ఉపయోగపడే స్వామినాథ్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, ఎండీ గౌస్‌పాషా, ఆయూబ్‌ఖాన్, బండా వెంకటేశ్వర్లు, కొంపల్లి వీరయ్య, సమ్మయ్య, చందు, మహేష్, మతిన్, అరుణ్, బొమ్మగాని భాస్కర్, అఖిల్, జ్ఞాని ముత్యంలు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో భారత్‌బంద్ విజయవంతం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** జూలూరుపాడు మండల కేంద్రంలో వ్యాపార, విద్యా సంస్థలు పూర్తి బంద్ పాటించాయి. ప్రధాన రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా అధ్యక్షతన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... దేశంలో ఉన్నటువంటి కేంద్రం ప్రభుత్వం వ్యవసాయ నల్లచట్టాలను లికిత పూర్వకంగా రద్దు చేసినట్లు మోసం చేఇస పార్లమెంట్‌లో అమలు చేయడాన్ని వ్యతిరేకిసూనత అదే విధంగా కార్మిక సంక్షేమ బోర్డు సాధించుకున్న చట్టాలను ధాన్ని నాలుగు కోడ్‌లుగా కుదించి రావడం వల్ల నాలుగు చట్టాలను తీసుకురావడం వల్ల కార్మికులు ఎనిమిది గంటలు పని దినాన్ని 12 గంటలు అమలు చేస్తున్న తీరును వ్యతిరేకించారు. మండల కేంద్రంతో పాటు గ్రామీణభారత్ బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేఋశ్వర్లు, యాసా నరేష్, బానోత్ ధర్మ, వల్లోజు రమేష్, మాలోత్ మంగీలాల్, మధు, చాంద్‌పాషా, గార్లపాటి వెంకటి, నల్లమల చందర్‌రావు, బానోత్ మధు, కరాటే నవీన్, గడదేశి కనకరత్నంలు పాల్గొన్నారు.

## సామూహిక సూర్యనమస్కార యజ్ఞం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** సేవాభారతి - వివేకానంద యువ కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా ప్రకాశం స్టేడియంలో శుక్రవారం ఉదయం విద్యార్థులు, పెద్దలతో సామూహిక సూర్యనమస్కార యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవాభారతి కొత్తగూడెం అధ్యక్షుడు సరంజన్‌కుమార్ అగర్వాల్ అధ్యక్షత వహించి సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య, డాక్టర్ కృష్ణ చైతన్య, కో ఆర్డినేటర్ రామచంద్రరావులు పాల్గొన్నారు. విద్యార్థులు మంచి నడవడిని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. మంచి ఆరోగ్యాన్ని సూర్యనమస్కారాల అభ్యాసం ద్వారా పొందాలని అన్నారు. ఈ కార్యక్రరమంలో పాతూరి పాండురంగ విఠల్, విద్యార్థులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



**పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం అంగరంగ వైభవంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పంచామృతాలతో అభిషేకం, హారతి సమర్పించిన అనంతరం నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈవో రజినీ కుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పాల్వంచలో బంద్ విజయవంతం



**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** దేశంలో మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత్‌బంద్ నిర్వహించాలని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ప్రజాపంథా పార్టీలు కార్మిక, రైతాంగ, ప్రజా సంఘాలు ా జిల్లాలోని పాల్వంచలో బంద్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల రాంబాబు, పూనెం రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, గోనెల రమేష్, వేల్పుల రమేష్, పరిమి శివ, భాస్కర్, లింగస్వామి, హనుమంతు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** అయోధ్య బాలరాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని బీజేపీ జిల్లా అద్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి అయోధ్య బయల్దేరుతున్న రామ భక్తులను జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు రైల్వే అధికారులతో చర్చించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని మోడీ హయాంలో నిర్మితమై బాలరాముని ప్రాణప్రతిష్ట చేసిన అనంతరం అయోధ్య బాలరాముని దర్శించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వే, అయోధ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఆస్తా పేరుతో స్పెషల్ ట్రైన్లు నడపటం చాలా సంతోషకరమని అన్నారు. రామ భక్తులు ట్రైన్ ఎక్కిన దగ్గర నుంచి భోజనం, వసతి అన్ని సౌకర్యాలను పూర్తిగా ట్రస్టు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ జిల్లాకు స్పెషల్ ట్రైన్ వేసినందుకు మ ఓడీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, బైరి నిర్మల, రాయుడు నాగేశ్వరరావు, కొమ్ము వంశీ, గొడుగు శ్రీధర్, పొడియం బాలరాజులు పాల్గొన్నారు.




## దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ భారత్‌బంద్ ప్రశాంతం



**ములకలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అఖిలక్షపం, ప్రజాసంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ భారత్‌బంద్ మండలంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని సీపీఎం, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్, ఎన్డీ, ప్రజాపంథా పార్టీలతో పాటు ప్రజాసంఘాలకు చెందిన అఖిలపక్షం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, పేటేటి నర్సింహారావు, నూపా భాస్కర్, తేళ్ల చెన్నయ్య, ఎండి.యూసఫ్‌లు మండల కేంద్రంలో ప్రదర్శన, రాస్తారోకోలు నిర్వహించి బీజేపీ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా మండలంలో దుకాణాలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పెట్రోల్‌బంకులు స్వచ్ఛందంగా మూసివేయగా బస్సులు, ఇతర వాహనాలు తిరగలేదు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని బొందపెట్టాలని, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడే బీజేపీని గద్దె దించాల్సిందేనని మండిపడ్డారు. ఈ బంద్ కార్యక్రమంలో ముదిగొండ రాంబాబు, కల్లూరి కిషోర్, నూపా సరోజిని, నిమ్మల మధు, బుగ్గారపు సత్యనారాయణ, దుబ్బా ధనలక్ష్మి, మాలోతు రావూజా, నరాటి రమేష్, వూకంటి రవికుమార్, జహీర్, శోభారాణి, కొర్సా రామకృష్ణ, పాలకుర్తి రవి, వెంకటనరసమ్మ, సాయిరత్న, శ్రీను, కీసరి జయ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 19న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** ఛలో భద్రాద్రి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఈ నెల 19వ తేదీన చేపట్టడం జరిగిందని, జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ల శంకర్ పిలుపునిచ్చారు. బస్టాండ్ ప్రాంగణంలోని బీసీ సంఘం జేఏసీ సమావేశంలో గౌడ సంఘం జిల్లా అద్యక్షుడు బడి రాజుగౌడ్, మెట్టల సైదుబాబులు మాట్లాడుతూ... జిల్లాలో 104 డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న కేశగాని శంకర్ అనే వ్యక్తిని అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించి ఆ కుటుంబాన్ని రోడ్డు పాలు చేసిన సదరు డీఎంహెచ్‌వోపైన శాఖాపరమైన చర్యలు తీసుకొని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం నాయకులు బొల్లం ఉదయ్‌కుమార్, రాచబంటి నాగరాజులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో భారత్‌బంద్ సంపూర్ణం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:** సంపద సృష్టికర్తలను విస్మరించిన మ ఓడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని రక్షించుకోవడం కోసమే సార్వత్రిక గ్రామీణ భారత్‌బంద్ అని ట్రేడ్ యూనియన్స్, రాజకీయ పార్టీల నాయకులు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో భారత్‌బంద్ విజయవంతం అయింది. పాత డిపో నుంచి గణేష్ టెంపుల్, సూపర్‌బజార్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారత ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నుంచి డి.వీరన్న, ఏఐటీయూసీ నుంచి నరాటి ప్రసాద్, ఐఎన్‌టీయూసీ నుంచి నాగభూషనం, ఇఫ్టూ నుంచి మల్లికార్జున్, బీఆర్‌టీయూ నుంచి బాల్‌రెడ్డిలు అధ్యక్షత వహించారు. కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని విస్మరిసేనత పుట్టగతులు ఉండవని వారు హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని విస్మరించి పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక



చట్టాలను రద్దు చేయడం పట్ల కార్మిక వర్గం ప్రతిఘటనకి ఈ సమ్మె తార్కాణం అని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న పంటపొలాలను అదానీ,



అంబానీలు కాజేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మందా నరసింహారావు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, పాషా, కళావతి, గెద్దాడ నగేష్, గోని మణి, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు ఊడిగం చేస్తున్న బీజేపీని సాగనంపుతాం



- కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం
- జిల్లా కేంద్రంలో భారత్‌బంద్ విజయవంతం




**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**
కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని, ప్రజా, రైతు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలను ఉధృతం చేసి కేంద్రానికి కంటిమీద కునుకులేకుండా చేస్తామని వామపక్ష విపక్షాల నేతలు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు, మతతత్వ విధానాలను నిరసిసూనత వామపక్షాలు, విపక్షాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ విజయవంతం అయింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, బ్యాంకులు, ఆర్టీసీ, ప్రజా రవాణా, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాలొనగన్నారు. కొత్తగూడెం పాత డిపో నుంచి ఎంజీరోడ్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య, జలీల్‌పాషా, కందగట్ల సురేందర్, విశ్వనాథం, ముద్దా బిక్షం, శంకర్‌రెడ్డి, నరాటి ప్రసాద్, వీరన్న, సతీష్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఏజే రమేష్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, గెద్దాడి నగేష్, రత్నకుమారి, అన్నవరపు సత్యనారాయణ, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, గౌని నాగేశ్వరరావు, కంబాల కృష్ణ, వీరభద్రం, ఆదినారాయణ పాల్గొన్నారు.



# మనోహరంగా రామయ్య కళ్యాణం

-తిరువీధి సేవలో భక్తులను దీవించిన రామయ్య

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-తిరువీధి సేవలో భక్తులను దీవించిన రామయ్య**

శుక్రవారం రథసప్తమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి సాయంత్రం తిరువీధి సేవలో భక్తులను దీవించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తుని చంద్రప్రభ వాహనంపై ఆశీనులను చేశారు. అనేకమంది భక్తులు శ్రీరామ జయ జయ అనే నామస్మరణతో శ్రీస్వామి వాహనాన్ని తమ భుజాలపై మోస్తూ తరించారు. అనేకమంది మహిళా భక్తులు చంద్రప్రభ వాహనంపై ఆశీనులు అయిన శ్రీభద్రాద్రి రామయ్యను కన్నులారా తిలకించి పులకరించిపోయారు.



## భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవోగా రమాదేవి కొనసాగింపు

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా ఎల్.రమాదేవిని కొనసాగించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం, ఎండోమెంట్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో కీసర ఆర్డీవోగా రమాదేవిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. దీంతో ఆమె బదిలీపై స్థానికంగా ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, దేవస్థానం అర్చకులు, అధికారులు, సిబ్బంది బదిలీని రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసనలు వెల్లువెత్తాయి. స్పందించిన ప్రభుత్వం గురువారం భద్రాచలం దేవస్థానం ఈవోగా రమాదేవిని నియమిస్తూ జీవో జారీ చేశారు. నిబద్ధత గల అధికారిణి బదిలీ కాకూడదని భద్రాచలం రామాలయ చరిత్రలో ప్రజా సంఘాలు, సామాజిక వేత్తలు, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది రోడ్డు మీదకు వచ్చి సంఘీభావం తెలిపిన దాఖలాలు లేవు. నియమ నిబద్ధత కలిగిన అధికారిణికి ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటారని ఇది నిదర్శనం అని పలువురు స్థానికులు, పట్టణ ప్రముఖులు ఉద్ఘాటించారు.

# దేశ సంపదను దోచిపెడతామంటే చూస్తూ ఊరుకోం



- పాల్వంచ కేంద్రంలో భారీ ర్యాలీ
- విజయవంతమైన సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్

**పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**
కార్పోరేట్‌కు ఊడిగం చేస్తున్న బీజేపీని సాగనంపుతామని, దేశ సంపదను దోచిపెడతామంటే చూస్తూ ఊరుకోమని నాయకులు హెచ్చరించారు. ప్రజా, రైతు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలను ఉధృతం చేసి కేంద్రానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తామని వామపక్ష, విపక్షాల నేతలు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు, మతతత్వ విధానాలను నిరసిస్తూ వామపక్షాలు, విపక్షాలు, రైతు సంఘాలు శుక్రవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణభారత్ బంద్ పిలుపు మేరకు పాల్వంచ కేంద్రంలో విజయవంతమైంది. ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, నవభారత్ ఎన్ఎండీసీ బ్యాంకులు, పెట్రోల్ బంకులు, ప్రజా రవాణా, వ్యాపా, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. పట్టణంలోని దమ్మపేట సెంటర్, కేఎస్పీ రోడ్, నటరాజ్ సెంటర్, శాస్త్రీరోడ్, నటరాజ్ సెంటర్, రాజీవ్‌గాంధీ మార్కెట్,బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష, వామపక్షాల నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, వాసంశెట్టి పద్మజ, దొడ్డ రవికుమార్, రాందాస్, జలీల్ పాషా, కొండం వెంకన్న, నిమ్మల రాంబాబు, ఎస్ఏ రెహమాన్, దేవదానం, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాకేష్, సత్య, తులసీరాం, రమేష్‌లు పాల్గొన్నారు.



## దాసాంజనేయ స్వామి ఆలయంలో గోటితలంబ్రాలు, అక్షతలు తయారీ

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తమాతలు అయోధ్యలో బాలరామునికి గోటి తలంబ్రాలు, అక్షతలు ఒలిచి తమ భక్తిని చాటుకునాననరు. గత నెల 16 నుంచి ఈ రోజు రథసప్తమి సందర్భంగా ప్రతీరోజు శ్రీ అయోధ్యనగర సమేత బాలరామచంద్ర స్వామి వారి గోటి తలంబ్రాలు కార్యక్రమంత అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వివిధ ఆలయంలో రామనామ కీర్తనలతో భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాలు ఈ ఆలయానికి అందించారు. గోటి తలంబ్రాలను అయోధ్యనగర శ్రీరామచంద్ర స్వామి వారికి సమర్పించడం జరుగుతుందని పూజారి తెలిపారు.

# గులాబీ పార్టీకి రామ్ రామ్

**ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా నేతల రాజీనామాలు**

**ఇక గులాబీ నీడన నిలువలేం...**

**రాష్ట్ర ప్రయోజనాలు గాలికి వదిలేశారు**

**సాగునీరు, తాగునీరు అంశంలో కేసీఆర్ ప్రభుత్వం మాట తప్పింది...**

**విలేకరుల సమావేశంలో పులిపాటి ప్రసాద్**

ఖమ్మం,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః

ఖమ్మంలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది.... పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు శుక్రవారం రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు నమ్మిన బంటుగా ఉన్న సీనియర్ నాయకుడు డా॥ పులిపాటి నేతృత్వంలోని ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీని వీడారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు, అగ్ర నేతల వ్యవహార శైలి కారణంగానే తాము పార్టీని వీడిపోతున్నట్లు పులిపాటి ప్రసాద్ ప్రకటించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి సాగునీరు, త్రాగునీరు అంశంలో కేసీఆర్ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకపోగా, ఉద్యమ పార్టీగా ఉన్న టీఆర్ఎస్ పార్టీ స్థానంలో బీఆర్ఎస్‌ను స్థాపించి దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడంలో విఫలమైయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను విస్మరించటం బాధ కలిగించిందని, అందుకే ఆ పార్టీకి రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.



తాము ఏ పార్టీలో చేరటం లేదని, కామన్ ప్రోగ్రస్ ప్లాట్‌పామ్‌గా ఏర్పడి జిల్లా అభివృద్దిలో తమ వంతు పాత్ర పోషిస్తామని ఆయన తెలిపారు. ఈ సదర్భంగా వందలాది మంది టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి వార్డులో రాజీనామాలు చేయటానికి సిద్దంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో పర్యటించి తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పులిపాటి ప్రసాద్ ప్రకటించారు. ఈ సందర్భంగా కమ్మ, రెడ్డి, కాపు, వైశ్య, మాదిగ, మాల తదితర అన్ని సామాజికవర్గాలకు చెందిన ఓసీ, బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ నాయకులు పార్టీని వీడారిన తెలిపారు. అనంతరం ఏన్నో ఏళ్ళుగా ఉద్యమ పార్టీగా ప్రజలకు పరిచయం ఉన్న టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పేరుతో బీఆర్ఎస్‌గా మార్చిన కారణంగా పార్టీ ఉద్యమ స్వరూపం పూర్తిగా మారిపోయింది. జాతీయ పార్టీగా మార్పు చేసినప్పటికి అందుకు తగిన కార్యాచరణను జాతీయ స్థాయిలో నిర్వహించలేకపోవడం వల్ల రాష్ట్రంలో పార్టీ పునాదులే దెబ్బతిన్నాయి. ఈ పరిణామంతో ప్రజల విశ్వాసం కోల్పోయాయి. చివరికి వారి నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుని అదికారం కోల్పోయాయి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను ఆకళింపు చేసుకోవడానికి 100రోజుల గడువు ఇవ్వాలనేది మన పార్టీ సిద్దాంతమే. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 3రోజు నుంచే విమర్శించడం ప్రారంభించాము. ఇది ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్దమైన వ్యవహారంగా మేం భావిస్తున్నామన్నారు. ఈ క్యాక్రమంలో డా॥ పులిపాటి ప్రసాద్‌తో పాటు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మందదపు వెంకటేశ్వరరావు, కంచర్ల దయాకర్, పీరునాయక్, సింగ్, శ్రీనివాసరావు, మాశెట్టి వరప్రసాద్‌రావు, కాయల రాఘవయ్యగౌడ్, ఎండీ ఖయూమ్, తొట్టి ఉపేందరమ్మ, బండారి నాగేశ్వరరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు, జమలాపురం రామకృష్ణ, గొళ్ళ రాధాకృష్ణ, వరదా నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ వీడిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.






## టౌన్ ఏసీపీగా రమణమూర్తి

**- కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త ఫిబ్రవరి 16:

ఖమ్మం నగర టౌన్ ఎసిపిగా ఎస్వి రమణమూర్తి శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. నగరంలోని ఎసిపి కార్యాలయంలో పదవీబాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ కమీషనరేట్‌కు వెళ్లి అక్కడ కమీషనర్ సునీల్‌దత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శేశాంజన్ స్వామి

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో కొత్తగూడెం మున్సిపల్ కమి షనర్‌గా విధులు నిర్వహిస్తున్న ం ఎ ఁ ు ని బ ది లీ చేయడంతో ఆయన స్థానంలో టి.శేశాంజన్ స్వామి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## ఐక్యతతో పని చేద్దాం-ఐక్యతగా ఉద్యమిద్దాం

**-ఖమ్మం డిపో కమిటీ సమావేశం**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

శుక్రవారం ఖమ్మం డిపో కమిటీ సమావేశం పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ.. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వెంటనే డిపో సమస్యలపై డిపో మేనేజర్‌కి ఒక మెమోరండం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, పలు విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పగిల్లపల్లి నరసింహారావు, కార్యదర్శి గుగ్గీళ్ళ రోశయ్య, కోశాధికారిగా దేనుమకొండ సరితకు, జిల్లా ప్రచార కార్యదర్శి తోకల బాబు, కే.పద్మ, కందికొండ నాగేశ్వరరావు, ఆర్ఈవి కుమార్, ఎం.బాబు, జి.బాబు, ఏ.కిరణ్, బి.వెంకన్న, సిహెచ్.రామకృష్ణ, హెచ్. బసవయ్య, ఆర్ఎస్ రావు, బుగ్గవిటీ లింగమూర్తి, ఎండి.పర్వజ్ పాల్గొన్నారు.

## వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు

**- తుమ్మల యుగంధర్ హితవు**

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 16:



నాణ్యత, రుచితోపాటు సరసమైన ధరలకు విక్రయిస్తు ప్రజల అభిమానాన్ని చూరగొంటూ వ్యాపార అభివృద్దికి తోడ్పడాలని జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుంగధర్ సూచించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మమత రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిలైట్ మండీ హౌస్ రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

శుక్రవారం స్థానిక 38వ డివిజన్ ఖిల్లాలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగందర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఖిల్లాపైన ఉన్న జపర్ భావి అభివృద్ధి పనులను పరిశీలించి, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ పనులు వేగంగా జరిపించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ.. నాలుగు వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన ఖిల్లాను సందర్శించడం ఆనందంగా ఉందని, ఇలాంటి



చారిత్రక కట్టడాలను కాపాడుకుని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిదని, ఖిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో ఖమ్మం ఖిల్లాను ఒక మంచి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించి



ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, మహ్మద్ అశ్రీఫ్, ఎండి.ఖాదర్, సేవాదళ్ గౌస్, ముఖీం, సర్దార్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.10లక్షల విలువ గల 100కే డబ్ల్యూహెచ్‌టీ సర్వీసును ప్రారంభించిన ఈవో

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం తానీషా కళ్యాణమండపం వద్ద గల వసతి గృహ సముదాయంకు రూ.10లక్షల విలువ గల 100కే డబ్ల్యూహెచ్‌టీ సర్వీస్‌ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రారంభించారు. దీంతో దేవస్థానానికి సంబంధించిన ఉచిత సత్రాలలో కానీ, వసతి గృహ సముదాయాలలోని కరెంటు కోతల నివారణకు పరిష్కరం లభించనుంది.




## మణుగూరు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*



మణుగూరు సీఐగా ఎస్. సతీష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మణుగూరు సీఐగా పని చేస్తున్న ఏ.రమాకాంత్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీసీఎస్-1 భద్రాద్రికొత్తగూడెంలో పని చేసిన ఎస్.సతీష్‌కుమార్ మణుగూరు సీఐగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది తొలుత ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు

**-మణుగూరు లయన్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు ప్రభుత్వ పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు ఒక నెల రోజుల పాటు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు లయన్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పది పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు జ్యోతి ప్రత్యేకంగా లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మణుగూరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వంగా రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*

మణుగూరు డీఎస్పీగా వంగా రవీందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మణుగూరు డీఎస్పీగా వంగా రవీందర్‌రెడ్డి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రత్యేక దృష్టిసారి స్తామని అన్నారు. తొలుత నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీకి పోలీస్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానికలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం

**-పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**

**-మణుగూరు మండల అఖిలపక్ష పార్టీల, కార్మిక సంఘాల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మణుగూరులో ప్రశాంతంగా జరిగింది. మణుగూరు మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ, హెచ్ఎంఎస్ వంటి ట్రెడ్ యూనియన్లు సమ్మెలో పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించి డిమాండ్స్ పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. అనంతరం అఖిలపక్ష పార్టీల, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, వంట గ్యాస్ వంటి ధరలు పెంచి సామాన్యుడిపై పును భారం మోపిందని మండిపడ్డారు. ే సంద్రదంలో బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన లెబర్ కోడ్ మూలంగా కార్మికులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మణుగూరు ఏరియాలో సమ్మె సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అఖిలపక్ష పార్టీల, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సీఈఆర్ క్లబ్ నందు హౌస్ ఎలట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంసీ చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియాలో 29 క్వార్టర్స్‌కు గాను 31 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 8 మంది క్వార్టర్స్ తీసుకున్నారని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఈసం కృష్ణయ్య, డి. వెంకటేశ్వర్లు, ఏరియా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసి నామకులు మేకల ఈశ్వర్, వి. కృష్ణం రాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, శైలజ, శ్రీవైష్ణవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు లారీ డ్రైవర్ల మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మణుగూరులో బీటీపీఎస్ బొగ్గు సరఫరా చేసే 14, 16 టైర్ల లారీ డ్రైవర్లు మద్దతు తెలిపారు. మణుగూరు ఏరియా నుంచి బీటీసీఎస్‌కు బొగ్గు సరఫరా చేసే 14,16 టైర్ల లారీ డ్రైవర్ల వెల్ఫేర్ అసోషియేషన్ యూనియన్ నాయకులు సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన కొత్త చట్టాల వల్ల లారీ డ్రైవర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని, వెంటనే రద్దు చేయాలని లారీ డ్రైవర్లు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14,16 టైర్ల లారీ డ్రైవర్ల వెల్ఫేర్ అసోషియేషన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న గిరిజన గురుకుల కళాశాల సీవోఈ సెట్ ప్రవేశ పరీక్ష

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16 :*

ఈనెల 18న గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా జూనియర్ కళాశాలల్లో ప్రవేశం కొరకు(సీవోఈ సెట్) పరీక్ష నిర్వహించబడుతుందని మణుగూరు టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ(జీ) ప్రిన్సిపాల్ ఏ. పద్మావతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగా హాల్‌టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ నెల 18న ఉదయం 9.00గంటలకు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, ఆధార్ కార్డ్, ఎగ్జామ్ ప్యాడ్, బ్లూ అండ్ బ్లాక్ పెన్నులు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. మణుగూరు టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ(జీ) నందు 200 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

## కార్మిక, రైతుల సమస్యలు కేంద్రం పరిష్కరించాలి

**కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం**

*పినపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



దేశ వ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం డిమాండ్ చేశారు. నియోజకవర్గ శాసన సభ్యులు పాయంవెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం భారత్ గ్రామీణ బంద్ నిర్వహించారు. ఇబయ్యారం క్రాస్‌రోడ్డులో కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల, రైతుల సమస్య పరిష్కరించాలన్నారు. కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. బంద్‌కు ట్రేడ్ యూనియన్లు, రైతన్నలకు, కార్మిక లోకం మొత్తం మద్దుతుగా నిలిచి నిరసన తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్ల శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, బండారు సాంబయ్య, ఆరె శంకర్, నరసింహులు, కోంబత్తిని, శ్రీను, నవాతి శ్రీను, స్వతంత్ర రెడ్డి, వార శంకర్, తాలూరి కాంతారావు, పూనం వెంకటేష్, కొమరం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ విజయవంతం

*పినపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



మండలలో అఖిల పక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రామీణ బంద్ విజయవంత మైంది. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, సిఐటియు, సిపిఎం ఎన్‌డి, ఎన్ఎస్‌యుఐ కార్మిక సంఘాల మద్దతుతో మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు, వ్యాపార సంస్థలు, పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రధాని మోదీ నిర్ణయాల వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత తగ్గిస్తున్నారని అ నా న్నరు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికలు, కర్షకులు, ప్రజలు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ పాక్షికం..ప్రశాంతం

## -అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీలు..నిరసనలు

*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):* కేంద్ర ప్రభుత్వం అవలింబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ ఇల్లెందు మండలంలో పాక్షికంగా..ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం నుంచి అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ విజయవంతం చేయాలంటూ పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు ఆమ్‌బజార్‌లో ర్యాలీలు, నిరసనలు నిర్వహించారు. తెరిచియున్న దుఖాణాలను మూసివేయించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులపట్ల కపటప్రేమను చూపిస్తుందని అన్నారు. ఢిల్లీ వేదికగా రైతులపై చేస్తున్న దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. అదే విధంగా కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 హక్కులను



4కోడ్‌లుగా చేసిందన్నారు. ఎంతో మంది కార్మికుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు మోదీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మలుస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేసేవిదంగా వ్యవహరిస్తుందని అన్నారు. రైతాంగ కార్మికుల సమస్యలపై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక వర్గాలతో పాటు అందరూ కలసి పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భాజపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేవిధంగా కొత్తపథకాలను తీసుకొస్తుందని వీటిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. కేంద్రప్రభుత్వ నిరంకుశపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. బంద్‌లో బాగంగా విద్యార్థి సంఘాల నాయకులు సైతం మద్దతు తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగాన్ని సైతం కాషాయికరణగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కట్రలు పన్నుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ రైతుకార్మిక సంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, బందం నాగయ్య, సిపిఐఎంఎల్ ప్రజాపంథ గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వర్‌రావు, సారంగపాణి, కాంగ్రెస్ దొడ్డ డానియెల్, సుదర్శన్‌కోరి, ఎస్టీ నాయకులు రాసుద్దీన్, రాంసింగ్, యాకూబ్ షావలి తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం...

*గుండాల, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :* కేంద్రంలో బిజేపీ, ఆర్‌యస్‌యస్ నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కిసాన్ మోర్చా (ఎస్‌కేయం), కార్మిక, విద్యార్థి తదితర సంఘాల పిలుపు మేరకు ఇచ్చిన బంద్ శుక్రవారం మండలంలో విజయవంతమైంది. స్వచ్ఛందంగా వ్యాపారస్తులు బంద్‌కు సహకరించారు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి ముక్తి సత్యం, ప్రజాపంథానాయకులు ఈసం శంకర్, తుడుందెబ్బ నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, మోకాళ్ళ కనకయ్య, మైనారిటీ నాయకులు సాహెబ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దుచేయాలని ఢిల్లీలో రైతులు శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పారా మిలటరీ బలగాలతో రైతులపై దాడులకు దిగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర అనుసరిస్తున్న



ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ రోజు భారత్ గ్రామీణ బంద్‌ను చేపట్టడం జరిగిందన్నారు. నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం రైతులను, కార్మికులను నల్ల చట్టాలతో మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు తమ హక్కులకై రోడ్లపైకి వస్తే రబ్బర్ బుల్లెట్లు, భాష్పవాయువు, లాఠీలతో రైతులపై విరుచుక పడటం సరైంది కాదన్నారు. రైతులు, కార్మికులకు కావాల్సిన తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాలకు ప్రజలు, మేధావులు మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, కోరం సీతారాములు, ఉపేందర్, ఈసం కృష్ణ, గట్టి పుల్లయ్య, గడ్డం లాలయ్య, పై వెంకన్న, షాహిద్, పర్శక రవి, గడ్డం నగేశ్, రవి, బాల్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భవిష్యత్తుకు భరోసా కలిపిస్తాం

*ఇల్లందు,రూరల్,ఫిబ్రవరి, ప్రభాతవార్త16:* సింగరేణి భవిష్యత్తుకు తాము భరోసా కలిపిస్తామని ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాల సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు గనుల కార్యదర్శిఅమ్రిత్ లాల్ మీనా సింగరేణికి యాజమాన్యనికి హామీ ఇచ్చారు.శుక్రవారం హైద్రాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ ఇంచార్జీసీఎండీ బలరామ్ నాయక్ సింగరేణి సంస్థ పనితీరు గురించి కార్యదర్శికి తెలిపారు.,సింగరేణిలోనిమూడు బొగ్గు బ్లాకులను సంస్థకే కేటాయించాలని చూడలని,కొత్తగా కేటాయించే గనుల విషయంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన వచ్చేలా చూడలన్నారు.ఈ ఏడాది నిర్దేశించిన 70మిలియన్స్ బొగ్గు ఉత్పత్తి లక్ష్యన్ని సాదించే విధంగ



యాజమన్యం కృషి చేయాల్సి అవసరం ఉందన్నారు.సంస్థలో సోలార్,థరల్ పవర్ విషయంలోసైతం సింగరేణి యజమాన్యం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతకుమారి ఇతర సింగరేణి అదికారులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడల్లో ఆలిండియా ఓపెన్ సెలక్షన్స్

*కొత్తగూడెం స్పోర్ట్స్, - (ప్రభాతవార్త):* స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం హైదరాబాద్‌లోని బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ ఆర్టిలరీ సెంటర్ హైదరాబాద్‌లో అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడల్లో ఆలిండియా ఓపెన్ సెలక్షన్స్ ర్యాలీని ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 21వ తేదీ నాటికి 8 నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలని, 21 ఫిబ్రవరి 2010 తర్వాత పుట్టిన వారు అర్హులని అన్నారు. మూడవ తరగతి పాసై ఉండవలెనని, ఇంగ్లీష్, హిందీ భాషలు తెలిసి ఉండాలని, అన్నారు. ఒరిజినల్ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రం, 10 ఫోటోలు ఉండాలని, ఆసకితత ఉన్న వారు నేరుగా 21వ తేదీ ఉదయం 7 గంటలకు మఖాన్‌సింగ్ అథ్లెటిక్స్ స్టేడియంకు హాజరుకావాలని జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు.

## సింగరేణిలో బంద్ విజయవంతం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - (ప్రభాతవార్త):* భారత్‌బంద్ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థలో ఆలిండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనకప్రసాద్ సూచనల మేరకు త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ల ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు, మైన్లు, ఓసీలు, సత్తుపల్లిలోని జేవీఆర్‌ఓసీ, కిష్టారం ఓసీ, డిపార్ట్‌మెంట్‌లోల, ఏరియా జీఎం కార్యాలయంలో అన్ని విభాగాల్లో పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇచ్చారు. బంద్ పాటించారు.



# ఇల్లెందు వార్త

## లేక్ వ్యూ చిల్డ్రన్ పార్కు పనుల పరిశీలన



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):* ఇల్లెందు పురపాలకం పరిధిలోగల ఇల్లెందులపాడు చెరువును ఆనుకుని నిర్మిస్తున్న లేక్ వ్యూ చిల్డ్రన్ పార్కు పనులను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. శుక్రవారం పార్కులో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే పార్కును జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేతో ప్రారంభిస్తామన్నారు. పార్కు ప్రారంభంతో సాయంత్రం సమయంలో పురప్రజలు తమ పిల్లలతో సరదాగా సేదతీరొచ్చన్నారు. పార్కులో పిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇల్లెందు పట్టణానికి పార్కు ఒక ప్రత్యేక గుర్తింపుగా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుశ్‌షావళి, కుమార్, కౌన్సిలర్లు నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 1189

*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):* 2023-24 సంతవత్సరానికి గాను ఇల్లెందు మండలం నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు సంబందించి మొత్తం 1189 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈవో పిల్లి శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలలకు సంబందించి 776 మంది విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల నుంచి 413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు తెలిపారు. పరీక్షలకు మరో నెల రోజులు సమయం ఉన్నందున విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా చదువుకోవాలని సూచించారు.

## నెల 19న పది విద్యార్థులకు ఎస్‌ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*



ఈ నెల 19వ తేదీన పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రానున్న పదోతరగతి పరీక్షలకు ముందు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉండే బయం పోతుందని అన్నారు. టాలెంట్ టెస్ట్‌ల వల్ల విద్యార్థులు మానసికంగా, ధృడంగా తయారవుతారని తెలిపారు. ఇల్లెందు మండల వ్యాప్తంగా 19, 20వ తేదీల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి మొత్తం 1000 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ రాయనున్నట్లు నాయకులు తెలిపారు. ఇల్లెందులో సింగరేణి హైస్కూల్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.30 చెల్లించి విద్యార్థులు హాల్‌టికెట్ పొందాలని ఉదయం 11గంటల నుంచి 12.30వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో మొదటి 5స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో 24వ తేదీన నిర్వహించే టాలెంట్ టెస్ట్‌కు ఎంపికచేస్తామని అన్నారు. జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురికి రూ.5వేలు, రూ.3వేలు, 1500 చొప్పన నగదుతో జ్ఞాపికలను అందచేస్తామన్నారు.

# విజయవంతమైన భారత్‌బంద్



దమ్మపేట, దమ్మపేట రూరల్, ప్రభాతవార్త

: కేంద్ర ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా ఢిల్లీ రైతులపై చేస్తున్న అమానుష దాడులకు వ్యతిరేకంగా అఖిలపక్షం పిలుపుమేరకు శుక్రవారం తలపెట్టిన భారత్‌బంద్ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం అయ్యింది. ఈ మేరకు అఖిలపక్ష నేతలు కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా, కార్మిక అనుబంధ చట్టాలు సిఐటియు, ఎఐటియుసి, యస్కేఎంఎస్, తదితర మిత్రపక్షాలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేశాయి. ముందుగా దమ్మపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మందలపల్లి క్రాస్ రోడ్ వరకు ట్రాక్టర్లు, ఆటోలతో, రైతుల ఎండ్లబండ్లతో భారీగా నిరసన ర్యాలీ జరిపారు. మందలపల్లి హైవే రహదారిపై కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా శాంతియుతంగా రైతులు అఖిలపక్ష నేతలతో తమనిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులపట్ల నిరంకుశత్వాన్ని అవలంభిస్తుందని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన నల్లచట్టాలను రద్దుచేయాలని , స్వామినాధన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కి ఇరువైపులా ఉన్న చిన్న రాష్ట్రాల రైతులు ఢిల్లీకి తమ నిరసనను వ్యక్తం చేయడానికి రానివ్వకుండా అధికార యంత్రాంగంతో ప్రధాన రహదారులకు అడ్డంగా గోడలు నిర్మించి, కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనను మరోక సారి నిరూపించుకుందన్నారు. సామాన్య ప్రజలకు మూడు పూటల అన్నంపెట్టే రైతన్నలకు ఇంతటి అన్యాయం చేస్తూ, రైత్వారి విధానాన్ని బడాబాబులకు ధారా దత్తం చేసే ప్రయత్నంలో రైతాంగ చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని కేంద్రం చేసే ఆలోచన ఏదైతే ఉందో దానిని వెంటనే విరమించుకోవాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా కార్మిక సంఘాల నేతలు, అసంఘిటిత కార్మిక సంఘాలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన వర్కర్స్, పంచాయితీ వర్కర్స్ తదితర సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు యార్లగడ్డ భాస్కరరావు, అమర్లపూడి రాము, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లినాయుడు, అత్తులూరి వెంకటరామారావు, మద్దిశెట్టి సత్యప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, వగదాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, ఎండి వలీపాషా, గడ్డిపాటి సత్యం, సుంకుపాక ధర్మ, తదితరులు పాల్గొన్నారు.




## 18న 400 మీటర్ల పరుగుపందెం పోటీలు

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

ఈనెల 18వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 400 మీటర్ల జిల్లా స్థాయి పరుగుపందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహిదర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరుగుపందెం పోటీలు దమ్మపేటలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంటల్ స్కూల్ గ్రౌండ్‌లో సాయంత్రం 3. గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికలు 14,16, 18 మరియు 20 సంవత్సరాల లోపు బాలికలకు, బాలురకు ఉంటాయని తెలపారు. పరుగుపందెం పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 25న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అథ్లెట్లు ఈనెల 18న సాయంత్రం 3.గంటలకు అథ్లెట్ కోచ్ జె. కృష్ణ ఫోన్ : 7013552707 ను సంప్రదించాలని తెలిపారు.

## 18న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంట్రన్స్ టెస్ట్

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి " సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ "పరీక్షను 2024 విద్యా సంవత్సరానికి (టి.టి.డబ్ల్యూఆర్ సిఓఇ సెట్ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని టి.టి.డబ్ల్యూఆర్ సిఓఇ బాయ్స్‌హాస్టల్ ప్రిన్సిపల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9. గంటలలోగా పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, పెన్ను, ప్యాడ్, బాల్ పాయింట్ పన్ను, ఆధార్ కార్డులను వెంట తీసుకొచ్చుకోవాలని తెలిపారు. ఫోన్ : 9490957275ను సంప్రదించాలని కోరారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

తెలంగాణ బాపు, బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డ రమేష్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. మండల కేంద్రం దమ్మపేటలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుగుతాయని కావున మండలంలోని బిఆర్ఎస్‌శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వైద్యశాలలను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ సుకృత



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎం సుకృత శుక్రవారం అశ్వారావుపేట మండలంలోని డైయాగ్నస్టిక్, స్కానింగ్ సెంటర్‌లతో పాటు పలు వైద్యశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్‌లలో చేపడుతున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా వైద్యశాలలను నిర్వహించరాదని, ఒక వేళ అనుమతులు లేకుండా నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ నిబంధనల మేరకు వైద్యశాలలను, దయాగ్నస్టిక్ సెంటర్‌లను నిర్వహించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిఐఎంఓ ఎండి ఫైజుద్దీన్, ఎస్ఓ ఇనాక్, హెల్త్ ఎడ్యుకేటర్ బేబి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అవగాహన సదస్సు

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నిరుద్యోగ మహిళలకు, యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో స్కిల్‌డవలప్‌మెంట్‌లో భాగంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేత పాల్గొని పలు అంశాలపై సూచనలు అందజేశారు. యువతకు ఉపాధికి సంబంధించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్‌లు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి కోఆర్డినేటర్ సత్యం, డిఆర్‌పిఎల్‌యు, ఐకెపి సిసిలు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపిని కలిసిన పెద్దకోరుకొండి వాసులు



కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కల్లూరు ఏసిపి రఘుని సత్తుపల్లి ఏసిపి కార్యాలయంలో మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన మాజీ చేపల సొసైటి జిల్లా అధ్యక్షులు బాలరాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, లోకారం గోవర్ధన్‌లు కలిసి శాలువాతో సత్కరించారు.

## గ్రామీణ భారత్ బంద్ ప్రశాంతం



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్షాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ శుక్రవార ం మండలంలో ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ, ప్రవేటు విద్యాలయాలతో పాటు వ్యాపార సముదాయాలు కూడా స్వచ్ఛందంగా మూతపడ్డాయి. సిపిఐ(యం) జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికులకు, కర్షకులకు రక్షణ లేకుండా పోయిందని, వారి హక్కులు కనుమరుగవుతున్నాయని, బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికులు, రైతులనువిస్మరిస్తోందన్నారు. రాన్ను ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని దేశంనుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, సిపిఐ(యం) మండల కార్యదర్శి వెంకటరత్నం, సిపిఎమ్(ఎల్) న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు ఉమ్మర్, పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.

## కేంద్ర బిజెపి కార్పోరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

చండ్రుగొండ,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పోరేట్, మత తత్వ విధానాలను ప్రతిఘటించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి మొగిల్ల వెంగయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం చండ్రుగొండ మండలం పోలేపల్లి రోడ్డు వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మెలో వారు పాల్గొని మాట్లా డుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పోరేట్, మత తత్వ విధానాలు మానుకోవాలని, పది సంవత్సరాల పాలన రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చేదిన్ ఆయేగా, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత వాగ్దానాలు ఇచ్చిందని, అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ,నల్లధనం తెచ్చి ప్రతి భారతీయుడి అకౌంట్‌లో 10లక్షలు జమ చేస్తామని కల్లబొల్లి మాటలతో మోసం చేసిందని, నిరుద్యోగం గత 50 సంవత్స రాలలో గరిష్టానికి చేరిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్రప్రభుత్వం కార్పోరేట్‌లపరం చేస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు ఎంఎస్పీ చెల్లిస్తామని, ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వం ఉద్యమాన్ని అణచాలని చూస్తుందని ఆరోపించారు. నిరుద్యోగం , ధరల పెరుగుదల, పేదరికం పక్కన పెట్టి ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళుతుందని, ప్రజల దృష్టిని మరల్చడానికి ఎన్నో ఎత్తులు వేస్తుందని ,దానిని కార్మిక వర్గం, ప్రజలు గమనించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కార్మికవర్గాల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## మోడీ విధానాలతో నష్టపోయిన దేశ ప్రజలు



అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో కార్మికులు, రైతులు అన్ని విధాలా నష్టపోయారని, వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె పుల్లయ్య పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం చేపట్టిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతం కలిగించే అనేక చట్టాలు మోడీ ప్రభుత్వం తెచ్చిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చడం ద్వారా పారిశ్రామిక వేత్తలకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచి పెట్టేందుకు కార్మిక కోడ్‌లను తెచ్చిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతునన ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు పగడ్బంధీగా అమలు చేసి రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. కాగా ముందుగా అంగన్‌వాడీ, ఆశా, హమాలీ, రైతు కార్మికుల ఆధ్వర్యంలో పట్టణంలో కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ప్రజాపంధా నాయకులు సలీం, గన్నేన రామకృష్ణ, పిట్టల అర్జున్, రాధా, కృష్ణవేణి, గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, యామిని, భారతి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ంగా బంద్ ప్రశాంతం



**కారేపలి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త)**

రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడేది లేదని అఖిలపక్ష నాయకులు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతుగా అఖిలపక్ష ఆధ్వర్యంలో తలపెట్టిన భారత్‌బంద్ కార్యక్రమం కారేపల్లిలో ప్రశాంతంగా కొనసాగింది. గత వారం రోజుల నుండి ముందస్తుగానే భారత్‌బంద్ విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించడంతో మండల కేంద్రంలోని దుకాణదారులు ఉదయం నుంచే స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు. అఖిలపక్ష నాయకులు ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నినాదాలు చేసుకుంటూ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి ... చేసేదొకటి.. విధ:గా వ్యవహరిస్తుందన్నారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేస్తామని చెప్పి నేటికి ఆచరణకు నోచుకోలేదన్నారు. రైతులు చేసిన ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని చెప్పారని, నేటికి కేసులు అలాగే ఉన్నాయన్నారు. అనంతరం కార్మికులకు ఉపయోగపడే చట్టలను రద్దుచేసిన వాటి స్థానంలో కార్పొరేట్ వ్యక్తులకు అవసరమైన చట్టాలను ప్రవేశపెడుతుందన్నారు. తమ నిరసనను తెలిపేందుకు ఢిల్లీకి బయలుదేరిన రైతుల పైన దమనఖాండను కొనసాగిస్తూ అణచివేసేందుకు చూస్తుందన్నారు. సమస్య పరిష్కారానికి మార్గాలు వెతకకుండా ఇలా ఉద్యమాలు చేసేవారిని అణచివేసే ధోరణి ఎంత మాత్రం ప్రజాస్వామ్యంలో సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు భూక్యా వీరభద్రం, కె నరేంద్ర, కొంబడోయిన నాగేశ్వరరావు, వై ప్రకాష్, గుగులోతు తేజానాయక్, బొళ్ళ రామస్వామి, తలారి చంద్రప్రకాష్, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, చెరుకూరి నరసయ్య, పుల్లకాని సత్తిరెడ్డి, గౌసుద్దీన్, వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, పోలగాని శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మీ, తలారి విజయ, బొళ్ళ కొమరయ్య, యాదగిరి తిరుపయ్య, సుల్తానా, గౌతమ్, శ్రీను, అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలుపుతూ ఉపాధ్యాయులు

## మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతుగా మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయాలలో ఆయా పాఠశాలల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లిలోని జరిగిన నిరసన ప్రదర్శనలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... రైతులపై నిర్బంధాన్ని ఆపాలని, తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాలను నిలుపుదల చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విలువలతో కూడిన లౌకిక విద్యా విధానాన్ని అమలు చేయాలని, ఆదాయ పన్ను స్లాబ్‌లను సవరించాలని, పొదుపు మొత్తాలపై రాయితీ పరిమితిని పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, టైం స్కేల్ మంజూరు చేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మంగీలాల్, నాగలక్ష్మీ, సూర్య, ఎం నాగేశ్వరరావు, రామోజీ, రాజేష్, ఈర్య, వీరన్న, సక్రాం, మాన్‌సింగ్, కాంతారావు, రాంబాబు, వెంకటేష్, తార, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి సూర్యుడికి ప్రత్యేక పూజలు

**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

వైరాలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘమాస శుక్లపక్ష సప్తమి నాడు వర్ధదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మాఘ శుక్ర సప్తమి నుంచి సూర్య కిరణాలు తీవ్రత పెరగడం వలన వాతావరణ మార్పులు సంభవిస్తాయి. భక్తులు జిల్లేడు ఆకులతో స్నానం చేసి ఔషధ గుణాలు వాతావరణ మార్పుల వలన వచ్చే చర్మ వ్యాధులు అనారోగ్యాల నుంచి రక్షిస్తాయని నమ్మకం జిల్లేడు ఆకులు సూర్యుడికి ఎంత ప్రీతికరమైన వీటిని ఆర్క్ పత్రాలను కూడా అంటారు. అలాగే రథసప్తమి పవిత్రమైందని, కాబట్టి సంక్రాంతి మూడు రోజులు గోమయంతో చేసిన గొబ్బెమ్మలపైన గోక్షరంతో చేసిన పరమాన్నం నైవేద్యాన్ని తులసి చెట్టు దగ్గర ఉంచి సూర్య భగవాన్‌నునికి సమర్పించారు. ఫలితంగా ఆయన సంతృపినత చెందుతాడని భక్తులు నమ్మకం



రథసప్తమి శిశిర రుతువులో వస్తుందని, శిశిర్యానికి ముందు హేమంత్ రుతువులు చలి తీవ్రత ఎక్కువ ఉంటుంది. ఈ రోజున భక్తులు ప్రతిఒక్కరూ తెల్లవారుజామునే మేల్కొని శిరస్సు భుజాలపై జిల్లేడు ఆకులు ఉంచుకొని సప్త మహాసప్త సప్త దీవం వసుంధర సప్తర్క రమాధార సప్తమి శ్లోకాన్ని పఠిస్తూ తన స్నానం చేశారు. రథసప్తమి రోజు సూర్యుని ఆరాధించారు. సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి పండుగ ఇదే రథసప్తమి నాడు ముంగిటోలన రథం ముగ్గులు వేసి తీర్చిదిద్దారు. ఉదయాన్నే మహిళలు ఇంటిల్లిపాది స్థానాలు చేసి సూర్యుని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. గాయత్రి జపం ఆదిత్య హృదయం సూర్యాష్టకం సూర్య సహస్ర లాంటి స్తోత్రాన్ని పఠించి పూజలు నిర్వహించారు. సూర్యుని పూజించడం వలన జ్ఞానం సిద్దిస్తుందని కృష్ణయ్య జురువేదం కూడా వివరిస్తుందని ఆదిత్య రూపంలో వాతపిత్త రోగాలని సర్వ శాస్త్ర బాధలు సుఖ ప్రసవాన్ని ఇస్తాయని కూడా పురాణాల ప్రకారం పూజించారు. అనంతరం సూర్య నమస్కారాలు యోగాసను ప్రాణయామం మంత్రం చక్ర ధాన్యం చేసి సంపూర్ణ సాధన సూర్య నమస్కారాలకు బ్రహ్మ ముహూర్తము లేచి వేకువజామునే ఫలితం ఉంటుందని మీరు నమ్మకం వైరాలోని అన్ని దేవాలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు చేరుకొని పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు.

## 19వ తారీఖున శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం ప్రతిష్ట

**వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

వైరా మండలం సోమవరం గ్రామంలో ఈ నెల19వ తారీఖున శ్రీఅభయాంజనేయ విజయ శతలమహా చక్ర బొడ్డాయి ముత్యాలంబ తత్ పరివార దేవత ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు చింతనిప్పు మురళీధర్‌రావు, కొల్లి వెంకటేశ్వరరావు, కొల్లి హనుమంతరావు, హరికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 60 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాల యాన్ని పునర్నిస్తున్నామని గ్రామంలో ఉన్న రైతులందరూ కలిసి చందాల రూపంలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో దేవాలయాన్ని నిర్మిస్తు న్నారు. ఇట్టి దేవాలయ ప్రతిష్ట కార్యక్ర మం త్రిశాధిక ప్రతిష్టాపన చార్య బ్రహ్మశ్రీ ఇంగువ రాజేశ్వరశర్మ సిద్ధాంతి ఆచార త్వమున వేద విధిని వారిచే ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని గ్రామ పురోహితులు, గ్రామస్థులు సహాయ సహకారాలతో నిర్మిస్తున్నామని, ఇట్టి కార్యక్రమంలో భక్తులు తమ శక్తి కొద్ది ధన ధాన్య వస్తు సేవా రూపేణ సహాయమందించి స్వామి వారి కృప కటాక్షములు పాత్రులు కాగాలని తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమం రోజున 19వ తారీఖు సోమవారం మధ్యాహ్నం 12గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నారాయణ సేవ నిర్వహిస్తున్నామని కమిటీ వారు తెలిపారు. చుట్టుప్రక్కల ఉన్న గ్రామస్థులం దరూ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు.




## స్థల దాతకు ఘన సన్మానం

**కారేపల్లి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మాణిక్యారం గ్రామ పంచాయితీ కార్యాలయానికి స్థలాన్ని వితరణ చేసిన మాణిక్యారం నివాసి బీఆర్ఎసన నాయకులు సూర సుబ్బారావును శుక్రవారం మాణిక్యారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మాజీ సర్పంచులు భూక్యా సైదా (వాచ్యా), దారావత్ కిషన్, భూక్యా రంగారావులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విలువైన స్థలాన్ని గ్రామ పంచాయితీ కార్యాలయానికి వితరణగా అంజదేసిన సూర సుబ్బారావును అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో పలువురు భూక్యా వాచ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రామారావు సన్మానించిన బీఆర్ఎస్ నేతలు



**కారేపల్లి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

సింగరేణి మండల ఎస్సై పుష్పాల రామారావు బదిలీపై వెలుతున్న సందర్భంగా శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు సాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుదు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడూత.... కారేపల్లి మండలంలో ఎస్సై రామారావు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ తన విధులను నిర్వహిస్తూ లా అండ్ ఆర్డర్‌ను కాపాడుతూ... తనదైన శైలిలో పనిచేస్తూ అందరివాడుగా మండల ప్రజల్లో తన ముద్ర వేశారు. అదే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, గిరిజనులకు, ఆదివాసీలకు, వికలాంగులకు తన వంతు సహకారం, సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను చూరగొన్నారన్నారు. భవిష్యత్తు ఉన్నత స్థాయిలో పదువులు పొందాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎండి హనీఫ్, మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్‌నాయక్, బానోత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యువాదే ఆర్థిక సహాయం

**కారేపల్లి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన పోలబోయిన వెంకన్న సతీమణి పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధజత కుటుంబానికి మాదారం ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు రూ. 5వేలు



ఆర్థిక సహాయం, బియ్యం ఇవ్వగా శుక్రవారం అందజేశారు. అదే విధ:గా గ్రామ యువ నాయకులు అయినటువంటి గుర్రం కిట్టు ప్రదీప్ రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేయగా కారేపల్లి మండల సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పి రామారావు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రం నర్సయ్య, కావేటి నాగేశ్వరరావు, నాగల సీతయ్య, పోలబోయిన నర్సింహారావు, తిరుమలగిరి ప్రసాద్, ఎల్లబోయిన గణేష్, తిరుమలగిరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డివిజన్‌లో బంధ్ విజయవంతం

**డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు**

**బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులు**

*సత్తుపల్లి,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):*

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష పార్టీలు మరియు అఖిలపక్ష కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా శుక్రవారం బంద్ ప్రశాంత వాతావరణంలో సంపూర్ణంగా జరిగింది.

డివిజన్‌లోని సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాల్లో దేశ వ్యాప్త బంధ్ పిలుపులో భాగంగా కాంగ్రెస్, టిడిపి, సిపిఐ,సిపిఎం, సిపిఐఎంఎల్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి సిఐటియు తదితర కార్మిక యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా ఉదయం నుండి రోడ్డెక్కి ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలతో పాటు వర్తక, వాణిజ్య దుకాణాలను బంద్ చేయించారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో బంద్ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం ఉదయం బస్సులు బయటకు రాకుండా గేటు వద్ద బైఠాయించారు. బంధ్ సందర్భంగా బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. బస్సులు బయటకు రాకపోయేసరికి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, రాకపోకలకు కొంత ఇబ్బంది కలకగా, గ్రామాల్లోని వ్యాపార దుకాణాలు బంద్ చేయడం వల్ల వినియోగదారులకు మరియు సామాన్య ప్రజా నికానికి సైతం నిత్యవసర సరుకులు కొనుక్కోవడానికి నానా ఇబ్బందులు పడ్డారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో బంద్ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, పింగలి శామ్యుల్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, తడికల్ల యోబు, నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐఎంఎల్ ప్రజా పంథా నాయకులు గంటా శ్రీనివాసరావు, శరత్, సర్వేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎం. పాండు, రాజబాబు, కార్మిక సంఘ నేతల ఆధ్వర్యంలో కాకర్లపల్లి రోడ్డు నుండి కల్పతరువు హోటల్ మీదుగా ప్రధాని రహదారి గుండా ఆర్టీసీ రింగ్ రోడ్డు వద్దకు ప్రదర్శనగా చేరుకున్నారు. అనంతరం రింగ్ రోడ్డు వద్ద మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కుట్రలు చేస్తుందని, దీనిలో భాగంగా ఎల్ఐసి, సింగరేణి, విమానయానం, రైల్వే, విశాఖ హుక్కు వంటి సంస్థలను అప్పగించేందుకు ప్రయత్నం చేస్తుందని పై అఖిలపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు . దేశంలో 70 శాతం వ్యవసాయంపై ఆధారపడిన ఈ రంగాన్ని కూడా కార్పొరేట్ కంపె నీలకు అప్పగించి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు.





బ్రిటీష్ కాలం నాటి కార్మిక చట్టాలను పోరాడి తెచ్చినటువంటి 44 కార్మిక చట్టాలను నేడు మోడీ 4 కోడ్‌లు విభజించి కార్మిక వర్గాలని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నాడని, దేశంలో నిత్యవసర సరుకులు రోజు రోజుకు పెరిగి ఆకాశాన్నంటుతున్నాయని, సామాన్య ప్రజలు బ్రతకలేక ఇబ్బందులు పడుతున్నారని, మతం, కులం పేరుతో మోడీ రాజకీయాలు చేస్తున్నారని, రానున్న కాలంలో మోడీకి బుద్ది చెప్పడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, పింగలి శామ్యుల్, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, ఎంఎల్ పార్టీ గంటా శ్రీనివాసరావు, ఆర్టీసీ నాయకులు రంగారావు, ఏఐటియుసి నాయకులు ఎన్. రామకృష్ణ తదతరులు కేంద్రం తీరుపై దుయ్యబట్టారు.

భారత్ బంధ్‌కు పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, కార్మిక సంఘాల నాయకులు బంధ్‌కు సంపూర్ణంగా మద్దతు పలికారు. బంధ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు పర్యవేక్షణలో సిఐ కిరణ్, ఎస్ఐలు కుష్ కుమార్, శ్రావణ్ కుమార్, సిబ్బంది బందోబస్తు చేశారు.




## తల్లాడలో బంద్ విజయవంతం



*తల్లాడ, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె, బంద్ కార్యక్రమం తల్లాడలో విజయవంతమైంది. ఈ సందర్భంగా తల్లాడ పట్టణంలో 400 మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించి, బస్టాండ్ సెంటర్ నందు రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్‌రావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నరసయ్య, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, దాసబోయిన సైదులు, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, చిర్రా లింగయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు నాగమణి, హమాలి కార్మిక సంఘం నాయకులు డి. రమణ, రామకృష్ణ, జి. కృష్ణయ్య, డి. నర్సా రావు, డి. కృష్ణయ్య, ఏ.నాగులు, జి. నాగేశ్వరరావు, టి. రంగయ్య, జే. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా. రాఘమయి





*సత్తుపల్లి,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డిని మరియు రాష్ట్ర రోడ్డు , భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను శుక్రవారం హైదరాబాదులో వేరు వేరుగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు మర్యాధ పూర్వకంగా కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా అవసరాలకు సంబంధించిన వివిధ రకాల సమస్యలను మరియు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాఘమయి మరియు ఇతర మంత్రులతో కలిసి చర్చించారు. ఎమ్మెల్యే చెప్పిన విషయాలను సిఎం రేవంత్ మరియు మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాఘమయి తెలిపారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే రాఘమయి తీసుకెళ్లడం జరిగింది.

# సెలవు పెట్టకుండా విధులకు ఉపాధ్యాయుడు ఎగనామం

**– ఓ రోజు వేతనం నిలిపివేయాలంటూ ఎంఈఓకు ఆదేశాలు**

*తల్లాడ, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

పాఠశాలకు సెలవు పెట్టకుండా ఎగనామం పెట్టిన ఉపాధ్యాయుడికి ఓ రోజు వేతనం నిలిపివేయాల్సిందిగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్‌ను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మధ్యాహ్న భోజన అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా అని పిల్లలను ప్రశ్నించి, గురువారం ఏమి వడ్డించారని ప్రశ్నించగా వెజ్ బిర్యాని అని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రిజిష్టర్‌ను పరిశీలించగా ఇద్దరు ఉపాధ్యాయుల్లో



ఒక్కరే హాజరు కాగా, మరో ఉపాధ్యాయుడు ఎక్కడా అని ప్రశ్నించగా ఆమె తడబడి వాట్సాప్‌లో సమాచారం పంపారని చెప్పగా లెటర్ లేకుండా వాట్సాప్‌లో ఏమిటని ప్రశ్నించగా మధ్యాహ్నం వస్తానని చెప్పడం ఉపాధ్యాయుడు కూడా తోటి ఉపాధ్యాయురాలికి సమాచారం ఇవ్వకపోవడంతో సెలవుల రాద్ధాంతం బహిర్గతమైంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుండి వేల రూపాయలు వేతనం తీసుకుంటూ కనీసం బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ లెటర్ పాఠశాల రిజిస్టర్‌లో ఉండాలని, అలా చేయకుండా నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను అన్ని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఏమైనా ఉంటే వ్రాత పూర్వకంగానే ఆదేశాలుంటాయని ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీచేశారు. ఇదిలా ఉండగా కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వేతనాలు మంజూరు చేసే బాధ్యత ఇటీవలే స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలకు అప్పగించిన నేపథ్యంలో ఉపాధ్యాయుడి వేతనం ఎంఈఓ నిలిపివేస్తారా, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నిలిపివేస్తారో వేచి చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంట పంచాయితీ కార్యదర్శి యాకయ్య పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండండి

**- అధికారులకు ఎంపిడిఓ ఆదేశం**

*తల్లాడ, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

తాగునీటి ఎద్దడి ఎదుర్కోవడానికి మండల యంత్రాంగం సిద్దంగా ఉండాలని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగు నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో అధికారులు సర్వే చేసి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. అలాగే గ్రామాల్లో నర్స రీలు, రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలు వేసవిలో ఎండిపోకుండా పంచాయితీ ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా



చేసి మొక్కలను రక్షించాలని కోరారు. అలాగే సాగర్ కాలువల్లో నీరు రాకపోవడంతో పంటలు కూడా వేయలేదని, దీనికి ప్రత్యామ్నాయంగా వేసవి కాలం కావడంతో ప్రస్తుతం గ్రామాల్లో రోజుకు 50 మంది కూలీలకు తగ్గకుండా పని కల్పించి, దానిని సాధ్యమైనంత వరకు మండలంలో రోజుకు ఐదు వేల మందికి పైగా పనులు కల్పించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో 60 అంతర్గత దొంకలు ఆక్రమణలకు గురైనట్లు కలెక్టర్‌కు ఫిర్యాదులు



అందడంతో వాటిని రెవెన్యూ, ఉపాధి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్వే చేసి, ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈలు అశోక్, రాజేష్, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ఏపిఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బంద్ సంపూర్ణంగా విజయవంతం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర సంయుక్త కిసాన్ సంఘాలు, కార్మిక సంఘాలు, వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి నందు సిపిఎం, సిపిఐ, సిపిఐఎంల్ ప్రజాపంథా, కాంగ్రేస్, తెలుగుదేశం, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన నేలకొండపల్లి బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ సందర్బంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ లోని ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు రాస్తారోకో, ధర్నా ఆంధోళనలు నిర్వహించారు. కేంద్ర బిజేపి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా వారు నినాధాలు చేసారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, హోటళ్ళు, పాన్ షాపులు, బ్యాంక్‌లు, కిరాణా దుకాణాలు, వస్త్ర, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూసి వేసారు. సమ్మెకు మద్దతుగా వివిద పాఠశాలలో పని చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, బొడ్డు బాబూరావు, సామాల మల్లిఖార్జునరావు, కేవి చారి, మన్నె లింగారావు, మంకెనపల్లి నరసింహారావు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐఎంఎల్ ప్రజాపందా నాయకులు పగిడికత్తుల రామదాసు, చిర్రా బిక్షం, కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, గోపి ఉపేందర్, టిడిపి నాయకుడు గోగినేని సీతారామారావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కోటేశ్వరీ, మధ్యాహ్నం భోజన వర్కర్ యూనియన్ నాయకురాలు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేట్-మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

### రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి



వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ వైరా మండలంలో విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో బైక్‌లు, ఆటోలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్ర బాబు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా జిల్లా కార్యవరనగ సభ్యులు కంకణాల అర్జున్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల చట్టబద్దమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు నిలిపివేయాలని, కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేసే విధానాలకు స్వస్తి పలకాలని, ప్రజా సంపద, సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టకుండా ప్రజలు కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఐఎన్‌టియుసి నాయకులు గారపాటి అశోక్, ఐఎఫ్‌టియు నాయకులు యలదండి బాబు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిఐటియు వైరా పట్టణ, రూరల్ కన్వీనర్లు అనుమోలు రామారావు, బాజోజి రమణ, మిషన్ భగీరథ కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి పాపగంటి రాంబాబు, రిక్షా యూనియన్ నాయకులు నూకల వెంకటేశ్వరరావు, బాట్లింగ్ యూనియన్ నాయకులు మల్లు పట్టయ్య, రవి, ప్రజాసంఘాల నాయకులు షేక్ జమాల్‌సాహెబ్, మల్లెంపాటి రామారావు, గుడిమెట్ల రజిత, మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నర్సింహారావు, మాడపాటి మల్లికార్జున్‌రావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్‌రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి ప్రసాదరావు, విద్యార్థి యువజన సంఘం నాయకులు కోట ప్రేమ్‌కుమార్, షేక్ నాగుల్‌పాషా, సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరా, ఫిబ్రవరి16,ప్రభాతవార్త: సీతారామ ప్రాజెక్ట్ నియోజకవర్గంలో అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వాయర్ సాగునీటితో పాటుగా త్రాగునీటికి కూడా వినియోగిస్తున్నారు. రిజార్వయర్‌లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకఉండా కుడి, ఎడమ కాల్వలకు అవసరమైన గౌడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు. కొణిజర్ల, ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాల్వ ప్రవహిస్తుంది. కాని ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి. గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసి బోర్లు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని, ఐటిడి ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు. జూలురుపాడు మండలంలో 18 ఏళ్ళ క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మానం చేపట్టారు. కాని సిబ్బందిని కూడా నియమించారు. ఎటువంటి వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి షాపు నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నఇర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్యసేవలు అందుతాయని అంతేకాకుండా నియోజకవర్గ కేంనరదంలో వ్యవసాయ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలతో పాటుగా ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

ఆఫీసులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపి పాల్గొన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ జరిగిన గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్ధిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధారం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతుందని, దేశంలో ప్రతి ఏటా 9కోట్ల ఎకరాల్లోని పలు పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగి రైతులు నష్టపోతున్నారని, తెలంగాణ రాష్టంలోనే గత పది సంవత్సరాల కాలంలో కరువులు, వరదల వలన రూ.28,550కోట్ల విలువ గల పంటలను రైతులు నష్టపోయారు. కార్పొరేట్ల ఆదేశాలకు లొంగిన కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాలు చేయడానికి నిరాకరిస్తున్నాయి. నేటి వరకు విత్తన చట్టం పార్లమెంటులో పెండింగ్‌లోనే ఉంది. ఆ బిల్లును వెంటనే అమలుపరచాలని, స్వామి నాధన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు దర గ్యారంటీ చేసే చట్టం చేయాలి. పేద మద్యతరగతి రైతులం దరికి కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫి చేయాలి, 60 ఏళ్ళ పైబడిన అందరికి పెన్షన్ ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.




## చిన్న పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మవద్దు

### -ఎస్సై తోట నాగరాజు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: చిన్న పిల్లల కిడ్నాప్‌లు జరుగుతున్నాయనే వదంతులను ప్రజలు నమ్మవద్దని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు స్దానిక పత్రికా విలేకరులతో ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎక్కడ చిన్న పిల్లల కిడ్నాప్‌లు జరగలేదని, సామాజిక మాద్యమాలలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన చెప్పారు. అపరిచుతులు, అనుమానాస్పద వ్యక్తులు ఎవ్వరైనా కనిపిస్తే స్దానిక పోలీసులకు గానీ, 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని యన చెప్పారు. ఎవ్వరిని దండిచవద్దని, చట్టాన్ని మీ చేతులలోకి తీసుకోవద్దని, పోలీసులకు సహకరించాలని ఆయన చెప్పారు.

## ఉచిత మెగా వైద్య శిభిరంను విజయవంతం చేయండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిభిరంను విజయవంతం చేయాలని ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో అన్ని రకాల వైద్య సేవలను వైద్యులు అందచేస్తారని ఆయన చెప్పారు. ఈ శిభిరంలో ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, చెవి,ముక్కు,గొంతు వైద్యులు డాక్టర్ గుడిపూడి రాజేష్, డాక్టర్ హస్నద్‌బాబా ఎంబిబిఎస్, జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ చీకటి భారవి, జీర్ణకోశ వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ హర్ష, కంటి వైద్య నిపుణులు డాక్టర్ నేహ మచ్చా, ఎముకల, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష, ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్ హజరైతారని ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581లలో సంద్రించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్ విజయవంతం



కొణిజర్ల, ఫిబ్రవరి16,ప్రభాతవార్త: దేశంలో బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసనగా వివిధ కార్మిక సంఘాల దేశవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు కొణిజర్ల మండలంలో శుక్రవారం గ్రామీణ భారత్ బంద్‌ను సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా, సిపిఎం, కాంగ్రేస్ తెలుగుదేశం పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కేంద్ర బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో పలు కిరాణా షాపులు, బ్యాంకులు, రైస్ మిల్లులు, ప్రభుత్వ

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎంపీ నామా

**- జిల్లాకు భారీగా ఎంపీ నిధులు**
**- సీసీ రోడ్లకు రూ.1.17 కోట్లు మంజూరు**
**- త్వరలో పనులకు శంకుస్థాపనలు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తన పార్లమెంట్ నియోజకవర్గ నిధులతో ఉమ్మడి జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎంపీ నామా నాగేశ్వరరావు వెల్లడించారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.1,17,50,500 లను మంజూరు చేసినట్లు నామా వెల్లడించారు. జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజా ప్రతి నిధులు, బడుగు, బల హీన వర్గాలు, పేద ప్రజ ల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని ఈ నిధులను కేటాయించినట్లు చెప్పా రు. జిల్లాలోని అశ్వారావ ్రపేట, చంద్రు గొండ, దమ్మపేట, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్ల ప్రహరీగోడల నిర్మాణాలకు గాను ఈ నిధులు మంజూరు చేశామని అన్నారు. అశ్వారావుపేట మం డలంలోని వినా యకపురం, దురదపాడు,



గుమ్మడివల్లి, మల్లాయి గూడెం, చం ద్రుగొండ మండలం మద్దుకూరు, పోకల గూడెం, తిప్పనపల్లి, రావికం పాడు, దమ్మపేట మండలం ఆర్లపెంట, పట్వారిగూడెం, అం కంపాలెం, చుంచుపల్లి మండలం విద్యానగర్, త్రీ ఇంక్లైన్, పెనగడప, లక్ష్మీదేవి పల్లి మండలం సంజయ్‌నగర్, శ్రీనగం కాలనీ తదితర గ్రామాల్లో తన ఎంపీ నిధులతో పనులు చేపట్టనున్నట్లు నామా చెప్పా రు. అతి త్వరలోనే ఈ పనులన్నింటికి శంకు స్థాపనలు చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పోలీసుల డేగకన్ను

**- వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతూ అవగాహన**
**- రాత్రివేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్**
**- సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలపై నిఘా**
**- శాంతి భద్రతలకు విఘాతంపై దృష్టి**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

గ్రామీణ ప్రాంతాల్లో పోలీసుల డేగకన్ను పెట్టారు. చట్ట పరిధిలో చట్ట విరుద్దంగా ఎవరు వ్యవహరించిన ఉక్కుపాదంతో అణచివేయాలనే లక్ష్యంతో పోలీస్ మాన్యువల్ రూపొందించిన విధంగా శ్రీకారం చుడుతూ బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. విధి నిర్వహణలో వృత్తి కత్తి మీదసాము అయినప్పటికీ రాత్రింబవళ్లు ప్రజలకు అందుబాటులో వుంటూ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా




విరామం ఎరుగని ఫిర్యాదులపై దృష్టి కేంద్రీకరించారు. ప్రతినిత్యం పోలీస్‌స్టేషన్ నిర్వహణ ప్రజలనుంచి ఫిర్యాదుల స్వీకరణ వాటి పరిష్కారానికి నివృత్తి చేస్తూ తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారు. పల్లెల్లో గుట్కా, జూదం, బెల్టుషాపులు అక్రమంగా ఇటీవలి కాలంలో రవాణా అవుతున్న గంజాయిపై కూడా నిరంతరం నిఘా పెట్టారు. మరోవైపు శాంతిభద్రతలు ప్రధానంగా పోలీస్‌లకు సహకరించకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని వారిపట్ల కూడా కఠినంగా వ్యవహరించాలని జిల్లా పోలీస్‌కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు పకడ్బందిగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. సైబర్ నేరాల నియంత్రణ డ్రగ్స్ కంట్రోల్ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి వుంది. రాత్రివేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తు పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతూ ప్రజలతో మమేకమై స్టేషన్ పరిధిలో రాజకీయాలకతీతంగా ఫిర్యాదుల పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా సామరస్య ధోరణితో నేరుగా స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌ను సంప్రదించి పరిష్కార మార్గానికి సులువవుతుందని కమీషనర్ సూచనలు తూచ తప్పకుండా పాటించాల్సి వుంది. కేసులు నమోదులో ఎలాంటి మధ్య దళారీలని ప్రోత్సహించకుండా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగేవిధంగా అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ విధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఆవశ్యకత ఎంతైనావుంది.



# కోర్టు రికార్డు గదిని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 16 – ప్రభాతవార్త:**

జిల్లా కోర్టు భవన సముదాయంలో జడ్జి క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రికార్డులగదిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట శివనాయక్, మూడో అదనపు జడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శిరీష, జిల్లా న్యాయశాఖ ఉదోనయగుల యూనిట్ రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్, డీకొండ రవి, రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

# పాలకవర్గం సమావేశాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలి

**-యూనిట్ అధికారులు ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలి**
**-సమావేశం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈ నెలలో జరగబోయే ఐటిడిఏ పాలకవర్గం సమావేశానికి ఎటువంటి అసౌకర్యం, లోటుపాట్లు కలగకుండా ఎజెండా ప్రకారం మీకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా సంబంధిత యూనిట్ అధికారులు నిర్వహించి మీ యొక్క కార్యాలయం ప్రగతి నివేదికలను సిద్ధంగా ఉంచుకుని పాలకవర్గ సమావేశం విజయవంతంగా జరిగేటట్లు కృషి చేయాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఐటిడిఏ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులతో ఈ నెలలో జరగబోయే ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఐటిడిఏ కార్యాలయంలో జరగబోయే పాలకవర్గ జడ్పీసీఈవోలు, ఎమ్మెల్సీలు, శాసనసభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, ఖమ్మం, జిల్లా కలెక్టర్‌తో మొదటికొని వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి సంబంధించిన ప్రగతిని గౌరవ మంత్రివర్యుల సమక్షంలో ఐటిడిఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు, గిరిజనులకు ఏ విధంగా మలు చేస్తున్నవి, తదితర అంశాల గురించి చర్చించడం జరుగుతున్నందున, సంబంధిత యూనిట్ అధికారులు మీ శాఖకు సంబంధించిన అంశాలను, నివేదికల రూపంలో తయారు చేసుకుని ఉంచుకోవాలని, అలాగే బడ్జెట్‌కు సంబంధించిన ప్రపోజల్ వెంటనేపై అధికారులకు నివేదించి బడ్జెట్‌ను తెప్పించుకోవాలని, ఐటిడిఏ కార్యాలయంతో పాటు పాలకవర్గం సమావేశం జరిగే గిరిజన భవనం, పరిసరాలు, కార్యాలయంతో పాటు పాలకవర్గ సమావేశం జరిగే గిరిజన భవనం, పరిసరాలు, కార్యాలయం గదులు, సమావేశం జరిగే గిరిజన భవనం, ఐటిడిఏ కార్యాలయంతో పాటు పాలకవర్గ సమావేశం జరిగే గిరిజన భవనం,



పరిసరాలు, కార్యాలయం గదులు, సమావేశం హాలు శుభ్రంఆ ఉండేలా చూసుకోవాలని అన్నారు. గత పాలకవర్గ సమావేశంలో మంత్రి, శాసనసభ్యులు ఏ ఏ శాఖలకు సంబంధించిన అంశాలు, సమస్యల గురించి తెలియజేశారో వాటిని పరిష్కరించి నివేదికలు పంపించిన జాబితాలు సంబంధిత యూనిట్ అధికారులకు వారికి తెలియజే యడానికి దగ్గర ఉంచుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన ఐటిడిఏకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని, అటువంటి చెడ్డ పేరు రాకుండా ప్రతి యూనిట్ అధికారి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌వో సురేష్‌బాబు, డీఎం జీసీసీ విజయ్‌కుమార్, ఏవో భీం, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏసీఎంవో రమణయ్య, జేడీఎం హరికృష్ణ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364